కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 21, జులై 2024 16 పేజీలు


# సివిల్స్‌లో తెలంగాణ సత్తా చాటాలి

## రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తంతో సివిల్స్ ఆశావాహులకు చేయూత

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

## సింగరేణి సహకారంతో వినూత్న పథకం ప్రారంభం



2 లో..

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు పాసైన ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థుల్లో అర్హులకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం ఉదయం ప్రగతి భవన్‌లో ఆవిష్కరించారు.



2 లో..

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




## ప్రజాపాలన సేవా కేంద్రం

# ప్రారంభం

### ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్



2 లో..

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రజల సౌకర్యార్థం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ పట్టణాలతో పాటు,అన్ని మండల కేంద్రాలలోని ఎంపిడివో కార్యాలయాలో ప్రజాపాలన సేవా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ అన్నారు.వివిధ పనులు నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించేందుకు అనునిత్యం ఐడివోసికు వచ్చే వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని భావించి దీనిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలోని గ్యాస్ సిలిండర్ రాయితీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.






















# కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం






మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలలోని గ్యాస్ సిలిండర్ రాయితీ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్,సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన ధరఖాస్తుదారులు,ప్రజాపాలన సేవా కేంద్రాలను సందర్శించి ఏవైనా లోటుపాట్లు ఉంటే సరి చేయించుకోవచ్చుని సూచించారు.కలెక్టరేట్‌లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డేటా సవరణ కోసం వచ్చే ధరఖాస్తుదారులు తమ వెంట రేషన్‌కార్డు,ఆధార్‌కార్డు,విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్,గ్యాస్ కనెక్షన్ నెంబర్,ఎల్‌పిజి కస్టమర్ ఐడి,మొబైల్ నెంబర్‌తమ వెంట తీసుకురావాలని సూచించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాంబాబు,కలెక్టరేట్ ఏవో డిపివో వివిధ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ సత్తా చాటాలి



మొదటి పేజీ తరువాయి...

అనంతరం కార్యక్రమానికి హాజరైన తెలంగాణకు చెందిన 2023 సివిల్స్ విజేతలు, 2024లో మెయిన్స్ రాసే అభ్యర్థులను ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నియామకాల కోసం తెలంగాణ పోరాటం జరిగిందని, ఎందరో యువత త్యాగాల పునాదులపై సొంత రాష్ట్రం కల సాకారమైందని అన్నారు. ఈ నేపథ్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే తెలంగాణ యువతలో ప్రతిభకు కొరవ లేదని, జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లోనూ తెలంగాణ సత్తాను చాటాలని అన్నారు. ముఖ్యంగా సివిల్‌లోనూ ఎక్కువ మంది విజయం సాధించాలన్న ఉద్దేశ్యంతో సింగరేణి సంస్థ సహకారంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. ప్రిలిమినరీ పరీక్షల్లో విజయం సాధించిన వారు మెయిన్స్ కోచింగ్ కోసం అవసరమైన స్టడీ మెటీరియల్ కోసం, హాస్టల్ ఖర్చులు, మెరుగైన శిక్షణ కోసం ఉపయోగపడేలా ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా రాబోయే రోజుల్లో తెలంగాణ నుంచి సివిల్స్‌లో ఎక్కువ మంది ప్రాతినిధ్యం దక్కుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. 2023లో సివిల్స్‌లో విజేతలుగా నిలిచిన వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, జూపల్లి కృష్ణా రావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కార వేణుగోపాల్ రావు, ఎంపీలు రామసహాయం రఘురామ్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, వివేక్ వెంకటస్వామి, పాయం వెంకటేశ్వర్లు, ప్రేమ్ సాగర్ రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మట్టా రాగమయి, కనీస వేతనాల కమిషన్ ఛైర్మన్ జనక్ ప్రసాద్, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సిఎంఓ సెక్రటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులున్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**



**ధర్మపురి,ప్రభాతవార్త:** భారీ వర్షాలతో చెరువులు,కుంటలు నిండిపోయాయని,వాతావరణ శాఖ అధికారులు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ సూచించినందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు.ధర్మపురి మండలంలోని రాయపట్నం గోదావరి తీర ప్రాంతంతో పాటు ధర్మపురిలోని గోదావరి పరివాహక ప్రాంతాలను శనివారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా భారీ వర్షాలతో ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల గురించి స్థానిక అధికారులతో చర్చించారు.చెరువులు,కుంటల వద్దకు చిన్నపిల్లలు యువకులు ఎవరు వెళ్లకూడదని శిథిలావస్థల్లో ఉన్న మట్టి ఇండ్లలో నివసించే ప్రజలు వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాల్లో నివాసముండాలని సూచించారు.గోదావరి తీరం వద్ద ప్రమాదక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.గోదావరి వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నదిలో వరద ప్రవాహం పెరుగుతుంటే తీర ప్రాంతా ప్రజలను అప్రమత్తం చేయాలని రెవిన్యూ,మున్సిపల్,పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో మధుసూదన్,డిపివో దేవరాజ్,తహశీల్దార్ కృష్ణచైతన్య,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

**- అత్యవసర సమయంలో డయల్ 100 లేక స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** అత్యవసరమైతే తప్ప అనవసరంగా ఇంటి నుంచి ఎవరూ బయటకు రావద్దని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమిషనరేట్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి, పోలీసు వారి సహాయం పొందాలని తెలిపారు. అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, ప్రాణ రక్షణను దృష్టిలో పెట్టుకొని డ్యామ్స్, పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని, సాధారణ పరిస్థితి వచ్చే వరకు అక్కడికి ఎవరూ ప్రజలు వెళ్లకూడదని సూచించారు. ప్రజలు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్దకు వెళ్లరాదని సూచించారు. చెట్ల కింద, పాడైన భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ముట్టుకోవద్దని సూచించారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించాలని, వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి, గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురై ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, కావునా జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించాలని, వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జీల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయవద్దని సూచించారు.

# అంబారిపేట పిహెచ్‌సి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**ఎండపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో రోజున జిల్లా కలెక్టర్ అంబారిపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో భాగంగా హాస్పిటల్ ఓపి రికార్డ్స్ ఐపి రికార్డ్స్ ఫార్మసీ రికార్డ్స్ జనరల్ వార్డు,గర్భవతులు చెక్ అప్ గురించి ఇమ్యునైజేషన్ గురించి ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు.వర్షాకాలంలో గర్భవతులు డెలివరీ గురించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు సీజనల్ జ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్,జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్,డిపివో దేవరాజ్,మండల వైద్యాధికారి డాక్టర్ లవకుమార్,మండల ఎంపిడివో రవీంధర్,ఎంఆర్‌వో రవికాంత్, స్టాఫ్ నర్స్‌లు,సరోజన,విజయ,సూపర్‌వైజర్ రమణవల్లి, ఆయుష్ ఫార్మసిస్ట్ చంద్రశేఖర్,ల్యాబ్ టెక్నీషియన్ రవి,హెల్త్ అసిస్టెంట్ శ్రీను,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**చెరువులు,వాగుల వద్దకు వెళ్లద్దు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు దృష్ట్యా వాతావరణ శాఖ వారు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించినందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.టెలికాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లాలో ఉన్న పోలీస్ అధికారులను సిబ్బందిని జిల్లా ఎస్పీ అప్రమత్తం చేశారు.వర్షసూచన ఉన్న దృష్ట్యా వాగులు పొంగిపొర్లి చెరువులు కుంటలు నిండుకుండ లాగా ఉన్నాయి.కావున ప్రమాదకరంగా ఉన్న చెరువులు కుంటల వద్దకు పిల్లలు,యువత ఎవరు చెరువులు వైపు వెళ్లొద్దు అని అన్నారు.చెరువుల వద్ద వాగుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.వర్షానికి ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి మట్టి ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంటుందని అందులో నివసించే వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోసంకు డయల్ 100 సమాచారం ఇవ్వాలని కోరారు.పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న చెరువులు,కుంటల నీటి ప్రవాహం గురించి అన్ని జాగ్రత్తలు తీసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల దృష్ట్య కరెంటు స్తంభాల దగ్గరకు ఎవరు వెళ్లకూడదని అన్నారు.



# అమ్మ మాట అంగన్వాడీ బాటలో అక్షరాభ్యాసం

**రామగిరి,ప్రభాతవార్త :**

రామగిరి మండలంలోని నాగేపల్లి,బేగంపేట,లద్నాపూర్,రామయ్యపల్లె తదితర గ్రామాల్లో శనివారం నాడు అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం లో భాగంగా అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమం ఈ నెల 15వ తేదీ నుండి విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతనంగా చేరిన చిన్నారులతో కలిసి సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.చిన్నపిల్లలు,తల్లులతోకలిసి గ్రామంలోని పురవీధుల గుండా అంగన్వాడీ కేంద్రంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ



రెండున్నర సంవత్సరాల పైబడిన చిన్న పిల్లలను అంగన్వాడీకి పంపాలని, వారి పేర్లను అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేయించి, వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వెయ్యాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడీ పాఠశాలల్లో కొత్త పాఠ్యప్రణాళిక రూపొందించడం జరిగిందని, పిల్లలకు నాణ్యమైన చదువుతోపాటు ఆటలు,పాటలు,కథలు స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. అలాగే ఉచిత భోజనం కూడా కల్పిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలోని మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధోవికాసం అభివృద్ధి, నైతిక అభివృద్ధి,సామాజిక అభివృద్ధి వికసించే విధంగా,పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా,బోధన



పద్ధతి రూపొందించామన్నారు. అలాగే ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శారధ, అంగన్వాడి టీచర్లు తాటి స్వప్న, వెంపటి సుగుణ బాయ్, కోండ్ర సుమతి, శ్రీదేవి, లావణ్య, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తండ్రి సాంబయ్య



ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, క్యూ న్యూస్ రిపోర్టర్ రామినేని మహేందర్ తండ్రి శంకరయ్య దశ దినకర్మకు పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ శనివారం పరామర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ రెడ్డి, రామినేని కుమారస్వామి, సాగర్ రెడ్డి, కొత్తిరెడ్డి వెంకట రెడ్డి, వీరబ్రహ్మం, సత్యం, రామినేని తిరుపతి, హరిప్రసాద్, కొంరయ్య, లగిశెట్టి వెంకన్న, ముదస్దాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయాల అమ్మకందారుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**

వేములవాడ పట్టణంలోని కూరగాయాల అమ్మకం దారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కూరగాయాల అమ్మకందారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఆది శ్రీనివాస్‌కు వివరించారు. ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.



## అప్పు తిరిగి ఇవ్వమన్నందుకే మహిళ దారుణ హత్య

**- గొంతు నులిమి చంపి, గోనె సంచెలో కట్టి బావిలో పడేసిన వైనం**

**- హత్య చేసిన ముగ్గురు నిందితుల అరెస్ట్, రిమాండ్**

**- చాకచక్యంగా హత్య కేసును చేధించిన పోలీసులు**

**- హత్య కేసు వివరాలను వెల్లడించిన గోదావరిఖని ఎసిపి మడత రమేష**

**ముత్తారం, ప్రభాతవార్త.**

ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వాలని అడిగినందుకు మహిళ గొంతు నులిమి చంపి, ఆపై మృతదేహాన్ని మాయం చేసేందుకు మూడు గోనె సంచుల్లో కట్టి బావిలో పడేసిన వైనం ముత్తారం మండలంలో ఇటీవల చోటు చేసుకుంది. మహిళను హతమార్చిన కేసులో ముగ్గురు నిందితులను ముత్తారం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ నెల 8న ముత్తారం నుంచి పారుపల్లికి వెళ్లే దారిలో గల ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. లభ్యమైన గుర్తు తెలియని మృతదేహంను గోదావరిఖని మార్చురీకి తరలించగా, మండల కేంద్రానికి చెందిన పెరుక రాజేశ్వరీ బంధువులు రాజేశ్వరీ కనిపించడం లేదని ముత్తారం పోలీసులకు ఈ నెల 14న ఫిర్యాదు చేశారు. గుర్తు తెలియని మృతదేహం పెరుక రాజేశ్వరీగా గుర్తించిన బంధువులు ఫిర్యాదుతో ముత్తారం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని ఎసిపి మడత రమేష్ తెలిపారు. మంథని పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని సిఐ వెంకటేశ్వర్లుతో కలిసి ఎసిపి మడత రమేష్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు. పెరుక రాజేశ్వరీని హత్య చేసిన కేసులో అదే గ్రామానికి చెందిన అమ్ము రజిత అలియాస్ లావణ్య, మరో వ్యక్తి కుక్క ముడి తిరుపతి, లావణ్య భర్త అమ్ము రవి అలియాస్ రమేష్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పెరుక రాజేశ్వరీ వద్ద గతంలో లావణ్య 1.50లక్షల రూపాయలను అప్పుగా తీసుకుందని, రాజేశ్వరీ తరుచూ ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వాలని అడగటంతో అగ్రహించిన లావణ్య అప్పు చెల్లిస్తానని ఈ నెల 5న సాయంత్రం5గంటల సమయంలో ఇంటికి పిలిపించుకొని గొంతు నులిమి చంపేశారని, ఆపై మృతదేహాన్ని మాయం చేసేందుకు గోనె సంచుల్లో కట్టి బావిలో పడేశారని ఎసిపి వివరించారు. రాజేశ్వరీ ఎవరెవరికి అప్పులు ఇచ్చిందనే కోణంలో విచారణ జరిపి, వీరు ముగ్గురు హత్య చేసినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు వీరిని శనివారం పట్టుకొని, అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. హత్య చేసిన నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు, కానిస్టేబుల్స్ దుబాసి రమేష్, బాలగాని కిరణ్‌లను ఎసిపి అభినందించారు. ఈ విలేకరుల సమావేశంలో మంథని ఎస్ఐ అప్పని వెంకట కృష్ణ ఉన్నారు.





# నేరాలు-దారుణాలు

## గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**- డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలి**

**- జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్**

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని, డ్రగ్స్, గంజాయి నివారణలో యువత భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాలపై అవగాహణ, వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు, పాఠశాల, కళాశాల విద్యార్థులకు దిశా నిర్ధేశం చేసే మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా శనివారం మెట్‌పల్లి పట్టణంలోని నరేంద్ర కళాశాలలో అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ సమాజం నుంచి యువత మంచిని మాత్రమే నేర్చుకోవాలని, చెడు వ్యసనాలు అలవాట్లపై, ఆకర్షితులై జీవితాలు నాశనం చేసుకోకూడదని సూచించారు. యువత పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా చక్కగా చదువుకోని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికంగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉందని అన్నారు. క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985 ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. చట్టాలు బలంగా ఉన్నాయని తర్వాత బాధపడి లాభం లేదని అన్నారు. డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, గంజాయి గురించిన సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు గానీ, డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్ళకుండా విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనార్థాలపై ప్రజల్లో అవగాహణ కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు.

ఈ సందర్భంగా మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులకు వీడియోల ద్వారా అవగాహణ కల్పించడం జరిగింది. డ్రగ్స్ నివారణలో యువత యొక్క పాత్రపై ఎస్పీ అడిగిన ప్రశ్నలకు సమాధానలు చెప్పిన విద్యార్థిని, విద్యార్థులకు ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ఉమామహేశ్వరరావు, సీఐ నిరంజన్‌రెడ్డి, ఎస్ఐలు చిరంజీవి, అనిల్‌కుమార్, నవీన్, శ్యామ్‌రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# దేవాలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు ఆపాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని అయిలాపూర్‌రోడ్‌లో గల శ్రీవేంకటేశ్వర ఆలయానికి సంబంధించిన భూముల్లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతికి మున్సిపల్ కౌన్సిలర్



పెండెం గణేష్ శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 1399లో 26గుంటలు, 1492లో 3ఎకరాల 17గుంటలు, 1521లో 1ఎకరం 24గుంటల భూమి కలదని, గతంలో దేవాదాయ, రెవెన్యూ శాఖ అధికారులు కొలతలు చేసి హద్దులు ఏర్పాటు చేశారని, కొందరు ఇట్టి భూములపై కన్నేసి పక్కన ఉన్న సర్వే నెంబర్లలో ఉన్న భూములలో కొంత భూమిని కొనుగోలు చేసి, ఈ దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో హద్దులు చూపిస్తూ అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నారన్నారు. దేవాలయ భూమికి సంబంధించిన భూమిలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే నిలుపదల చేసి, అక్రమ నిర్మాణాలు చేసే వ్యక్తులపై మున్సిపల్ చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వినతి చేసినట్లు తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాసం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని బాలాజీరోడ్-3లోని అంగన్‌వాడీ సెంటర్‌లలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు మున్సిపల్



కౌన్సిలర్, బీజేపీ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో అన్ని వసతుల కల్పన కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల అర్బన్ సూపర్‌వైజర్ ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్ షేక్ ఇమ్రాన్, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు

# రైతు రుణమాఫీ పట్ల హర్షం

మేడిపల్లి, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఇచ్చిన హామిని రాష్ట్ర ప్రభుత్వం నిలబెట్టుకుందని తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన నిధులు రుణమాఫీకే వినియోగించుకోవాలని రైతులకు ఇచ్చిన అప్పులను మళ్లించవద్దని బ్యాంకర్లను కోరగా, రుణమాఫీ కింద వచ్చిన నిధులను జమ చేసుకొని రైతులకు భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఇచ్చే రుణాల విషయంలో అశ్రద్ధ వహించవద్దన్నారు. ప్రభుత్వం 6గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉందని, రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.



# ఆలయాలకు నిధుల మంజూరీ పట్ల హర్షం

రాయికల్, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని హన్మాన్ ఆలయానికి, మండలంలోని కొత్తపేట్, సింగరావుపేట్ గ్రామాల్లోని ఆలయాలకు రూ. 10లక్షల చొప్పున నిధులు



మంజూరీ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నిధుల మంజూరీకి కృషి చేసిన మాజీ ఎమె ్మల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును రాయికల్ పట్టణ, మండల ప్రజల పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జడ్పీచైర్మెన్ దావ వసంతసురేష్, పట్టణాధ్యక్షుడు ఎలిగేటి అనీల్‌కుమార్, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, సాయికుమార్, మహేందర్, సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఉదయశ్రీ, వైస్ చైర్మెన్ మ ల్లేష్, మహిళా అధ్యక్షురాలు స్పందనసాగర్‌రావు, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సెంటర్లలో ఆక్షరాభ్యాసం కార్యక్రమం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్,అయిలాపూర్,జోగిన్‌పల్లి, సర్ప్రారాజ్,



కల్లూర్,ఏఖీన్‌పూర్ గ్రామాల్లో అంగన్‌వాడి సెంటర్లలో అమ్మమాట అంగనవాడి బాట కార్యక్రమంలో భాగంగా ఆక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడిలో విద్యను అందించే విధానంపై పిల్లల తల్లిదండ్రులకు అవగహణ కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సమీనాసుల్తాన, అంగన్‌వాడి టీచర్ల,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వీధుల్లో సిబ్బందితో పర్యటన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో ఎంపీఓ నీరజ పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామంలో పంచాయతి సిబ్బందితో వాడల్లో పర్యటించి ఇంటి పరిసరాలను,వీధులను పరిశుభ్రంగా ఉంచాలని వర్షపు నీటి నిలువు ఉంచవద్దని దోమల నివారణకై పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు .ఈ కార్యక్రమంలో కార్యదర్శి హకీమ్,ఎఎన్ఎం రాజేశ్వరి,ఆశవర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ క్రైం, గంజాయి నిర్మూలన పై అవగాహన

## -- సిఐ హరికృష్ణ

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలోని మార్కెట్ ఏరియాలో సైబర్ నేరాలు, గంజాయి నిర్మూలనపై సిఐ హరికృష్ణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలు, పరిణామాలు, గంజాయి సాగును నిర్మూలించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. సమాజంలో ఇలాంటి నేరాలను అరికట్టేందుకు, అవగాహన కల్పించేందుకు చేస్తున్న పెద్ద ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ హరికృష్ణ తో పాటు పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -- అత్యవసరమైతే 100 కి డయల్ చేయాలి

## -- మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్

మల్యాల, ప్రభాత వార్త:

మండల ప్రజలు భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు. మరో మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో మండలంలో ప్రజలు అత్యవసర పనులకు తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని, గ్రామాల్లో కల్వర్టులపై ప్రయాణించేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, వాగులు, చెరువుల వైపు వెళ్ళవద్దని ఆయన సూచించారు. వర్షాల వల్ల గ్రామాల్లో శిథిలావస్థలో ఉన్న ఇండ్ల ప్రజలు సురక్షిత ఇండ్లలోకి మార్చుకోవాలని, శిథిలమైన గోడలు, చెట్ల వద్ద, విద్యుత్ స్తంభాల పక్కన నిలబడరాదని ఎస్ఐ కోరారు. ముఖ్యంగా పిల్లలను వర్షం, వరద నీటిలో ఆడుకోవడానికి బయటకు పంపించవద్దని ఆయన కోరారు. ప్రజలకు అత్యవసర సమయంలో పోలీస్ శాఖ సహాయం కొరకు 100 నెంబర్‌కి డయల్ చేయాలని లేదా మల్యాల పోలీస్ స్టేషన్ ఎస్ఐ నెంబర్ 8712656830కి సమాచారం అందించాలని ఆయన కోరారు.




# కొండగట్టులో భక్తుడు పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత


మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి వచ్చిన కుక్కునూర్‌పల్లి మండలం లకుడారం గ్రామానికి చెందిన బచ్చలి సత్తయ్య తన వెంట తెచ్చుకున్న సెల్ ఫోన్ గుడిలో మర్చిపోగా అట్టి సెల్ ఫోన్ ను ఆలయ అర్చకులు స్వాధీన పరచుకుని కొండగట్టు అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి అప్పగించారు. ఈ మేరకి సదరు భక్తుడు పూర్తి వివరాలు సేకరించి శనివారం అట్టి సెల్ ఫోన్ ని భక్తుడు కి అప్పగించినట్లు ఏఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

# పాఠశాలల పనివేళల మార్పు

పాలకుర్తి, ప్రభాత వార్త:

ప్రభుత్వం ఉన్నత పాఠశాలల పనివేళలను మార్చింది. గతంలో ఉన్న పాఠశాలలో ఉదయం తొమ్మిదిన్నర నుండి సాయంత్రం నాలుగు గంటల 45 నిమిషాల వరకు పనిచేసేవి. తాజాగా వచ్చిన ఆదేశాల ప్రకారం ఇక నుండి ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల 15 నిమిషాల వరకు ఉన్నత పాఠశాలలు పనిచేయనున్నాయి. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలకు సమానంగా ఈ పని వేళలను మార్పు చేసినట్లు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలలో స్పష్టం చేసింది.



# సంక్షేమ ఫలాలు అర్హులకందేలా చూడాలి

## వివిధ శాఖల సమీక్షలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

గొల్లపల్లి,ప్రభాతవార్త :

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీల పథకాలు అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు.శనివారం గొల్లపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేకాధికారి సాయిబాబా అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.మొదటిసారి మండల పరిషత్ కార్యాలయానికి రావడంతో అధికారులు పుష్పగుచ్ఛం అందించి ప్రభుత్వ విప్‌కు లక్ష్మణ్ కుమార్‌కు స్వాగతం పలికారు.వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలు అమలు జరుగుతున్న తీరు గురించి వివరించారు.అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారెంటీలు పథకం అమలు చేయడానికి అర్హులైన వారందరికీ అందే విధంగా ప్రజా పాలనలను మార్గదర్శకంగా నిర్వహించాలని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారందరికీ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు.రైతులకు సంబంధించి రుణాలు మాఫీ కానివారి జాబితాను సిద్ధం చేసి అర్హులైన వారందరికీ రుణమాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో వాతావరణ మార్పుల వల్ల వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని దోమ కాటు వల్లవచ్చే డెంగ్యూ,చికెన్ గున్యా జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు విధిగా అందుబాటులో ఉంటూ వైద్య సహాయం అందించాలని ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,పాడైన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయిబాబా,ఎంపిడివో రాంరెడ్డి,తహశీల్దార్ మహమ్మద్ ,జమీర్,పంచాయతీ రాజ్ ఇఇ రహమాన్,ఆర్ అండ్ బిఇఇ శ్రీనివాస్,ఇరిగేషన్ ఇఇ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.గొల్లపల్లి ,చిల్వాకోడూర్ ,దమ్మన్నపేట,లక్ష్మీపూర్ తిరుమలాపూర్,అగ్గిమల్ల ,చెందోళి, గోవింద్‌పల్లి, దట్నూర్,రంగదామునిపల్లి అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరం దాటిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో నమోదు చేసుకొని సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మమత,జ్యోతి లక్ష్మీపూర్,మాజీ ఎంపిటిసి అంగన్వాడీ టీచర్స్ చెన్నాడి హరిప్రియ,బోజనపు అనంతలక్ష్మి,నక్క విజయ,కనుకుట్ల ఉమా,జనుప జమున,సైండ్ల రజిత,కె.విజయలక్ష్మి,మాజీ ఎంపిటిసి సభ్యులు గోవిందుల లావణ్య-తిరుపతి, అంగన్వాడీ టీచర్లు స్వప్న,తిరుమల ,ప్రధానోపా ధ్యాయులు,పూర్ణచందర్,స్వాతి ఉపాధ్యాయులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహక సహాయం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యువత ప్రోత్సాహంగా సహాయం అందజేశారు.కల్వల విష్ణుప్రియ,మ్యాడ వైష్ణవి ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో రాణించి పదోతరగతి ఫలితాల్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచారు.కలవల విష్ణుప్రియ బాసరలో ట్రిపుల్ ఐటీలో సీటు సాధించి ప్రతిభ చాటారు.మంచి ప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండాలని తుంగూర్ గ్రామ యువసేన ఆధ్వర్యంలో శనివారం రోజు విద్యార్థినిలకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి ఉన్నత చదువులకు ఆర్థికసహాయంగా ప్రథమ శ్రేణిలో వచ్చిన వారికి 5 వేలు,ద్వితీయ శ్రేణిలో వచ్చిన విద్యార్థులకు 3 వేలు అందజేశారు.ఈ సందర్భంగా యువసేన యువత మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉంటామని గ్రామ యువత అంతా కలిసి పార్టీలకతీతంగా ఏక అయి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో సన్మాన కార్యక్రమం చేశామని యువసేన పార్టీకు సంబంధించినది కాదని అన్నారు.విద్యార్థులకు ప్రోత్సాహక సహకారం అందించిన యూత్ మిత్రులకు ప్రధానోపాధ్యాయులు గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో తుంగూర్ గ్రామ యువసేన అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కొల్మూరి సుజన్,కోశాధికారి ఆడేపు వినయ్,నూర వినోద్,లక్కాకుల వెంకటేష్, వినయ్‌కుమార్,మ్యాడ మధుకర్,ఆడేపు నగేష్,మ్యాడ వినయ్,పూదూరి బన్నీ,హెల్పింగ్ ఆర్మీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆడెపు వెంకటేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో ఘనంగా బోనాల సంబరాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని కృష్ణానగర్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శనివారం ఆషాడమాస బోనాల సంబరాలు చాలా ఘనంగా జరుపుకున్నారు.బోనాల పండుగలో భాగంగా చిన్నారులతో బోనాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించుకున్నారు.ఈ ఉత్సవంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సచిన్ కో ఆర్డినేటర్ మమత ప్రైమరీ ఇంచార్జీ శ్రీనిజ,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని ఈ ఉత్సవాన్ని చాలా ఘనంగా జరుపుకున్నారు.



జగిత్యాల వార్త



## తాటిపల్లిలో మహిళా సాధికారత సదస్సు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో మహిళా సాధికారత అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఇందులో భాగంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ వారితో మొదటగా బేటి బచావో బేటి పడావో పథకం గురించి మహిళా హక్కుల గురించి సాధికారత గురించి చెప్పడం జరిగింది.తర్వాత బాల బాలికలకు బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి సేఫ్ టచ్ అన్‌సేఫ్ టచ్‌ల గురించి,బేటి పడావో బేటి బచావో స్కీం,టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి వివరించడం జరిగింది.పోక్సో,సైబర్‌నేరాలపట్ల అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గంగాధర హెడ్మాస్టర్,స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబర్స్,ఉపాధ్యాయులు,మహిళ సాధికారత కేంద్రం డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ కె.అశ్విని,టీం మెంబర్స్ గౌతమి,విద్యార్థిని విద్యార్థులను పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాల వేడుక గోరింటాకు

### మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సంస్కృతి సంప్రదాయాల ప్రాదాన్యతలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్ అధ్యక్షతన గోరింటాకు సంబరాలు మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్స్,ఆర్పీలు ఆధ్వర్యంలో గోరింటాకు సంబురాలు నిర్వహించారు.సంస్కృతి సంప్రదాయాలు ప్రాదాన్యతలో భాగంగా ఆషాడమాసం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో పెద్ద ఎత్తున మహిళలు గోరింటాకు సంబరాలు నిర్వహించారు.సంస్కృతి సంప్రదాయాల ప్రాధాన్యతతో భాగంగా ఆషాడ మాసం పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయంలో పెద్ద ఎత్తున మహిళలు గోరింటాకు సంబురాలు నిర్వహించామన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఆషాడ మాసానికి గోరింటాకు విడదీయలేని అనుబంధం ఉందని ఈనెలలో ఒకసారైనా గోరింటాకు పెట్టుకునే ఆనవాయితీ పూర్వకాలం నుంచి ఉందని పేర్కొన్నారు. వర్షాకాలంలో గోరింటాకు పెట్టుకోవడం ఆరోగ్య దాయకం ఎంతో మంచిదని సూచించారు.ప్రకృతి హితమైన గోరింటాకు పెట్టుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయని చేతులు,పాదాలకు పెట్టుకోవడం వల్ల శరీరంలో ఉండే వేడి,వాతం తగ్గుతాయన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కౌన్సిలర్,ఆర్పీలు మెప్మా సిబ్బంది మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## పారిశుద్ధ్య పనులను సక్రమంగా అమలు చేయాలి

### - జెడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:


వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా పట్టణంలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా అమలు చేయాలని డిప్యూటీ సీఈవో లోకల్ బాడీస్ రఘువరన్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో శనివారం పర్యటించి మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ జరిపారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మున్సిపల్ ముందర మొక్కలు నాటి, ప్రజాపాలన కేంద్రాన్ని పరిశీలించారు. ఏడవ వార్డు, ఎనిమిదవ వార్డు మెయిన్ డ్రెయినేజీలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెయిన్ డ్రెయినేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ఉండాలని, వర్షాలు ఉన్నందున లోతట్టు ప్రాంతాలని గుర్తించి నీరు నిల్వ లేకుండా చూడాలని తెలిపినారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయాలని, ప్రధాన రహదారుల దగ్గర మొక్కలు నాటించాలని, ప్రజాపాలన దరఖాస్తులు ఏమైనా తప్పులుంటే సరిచేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. మోహన్, డీఈ నాగేశ్వర్‌రావు, ఏఈ అరుణ్‌కుమార్, ఇంఛార్జ్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాల్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రారంభించి రాష్ట్రంలో రైతు కుటుంబానికి సీఎం రేవంత్‌రెడ్డి పెద్ద కొడుకు అయ్యారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరం చంద్ అభివర్ణించారు. ఆయన ఆదేశాల మేరకు శనివారం మెట్‌పల్లిలోని ఆయన నివాస ప్రాంగణంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ ఆజాద్, పార్టీ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలతో అభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు విజయ్ ఆజాద్ మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని రైతులపై తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, రైతు నాయకులు కటకం గంగారెడ్డి, ఎర్రోళ్ళ హన్మాండ్లు యాదవ్, అల్లూరి లింగారెడ్డి, న్యాయవాదులు సురభి అశోక్, ఎలుముల రాంబాబు, బోయిని హన్మాండ్లు, జవిడి రాజారెడ్డి, దోనోజు వెంకటేష్, అంబటి హనుమల్లారెడ్డి, కృష్ణమూర్తి, పొన్న మురళి, తాండ్ర నర్సయ్య, పొట్ట గోపి, బర్ల వంశీ, పొన్నాల ఎల్లేష్, సాయన్న, కాజా అజీమ్, ఖలీద్, కంతిహరికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### - జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమియోద్దీన్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

గ్రామాల్లో పరిసనరాలు పరిశుభ్రంగా ఉంచితే వ్యాధులు దరిచేరవని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సమియోద్దీన్ పేర్కొన్నారు. మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన గృహాన్ని సందర్శించి ఆరోగ్య పరిస్థితిని, చికిత్స అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం డెంగ్యూ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి రిజిస్టార్ పరిశీలించి, సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల స్టోర్ రూమ్ గదిని పరిశీలించి సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరుకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్థాయిలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు అవగాహణ కార్యక్రమాల్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఏ శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్‌రెడ్డి, ఏఎన్ఎంలు, అశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిసి డీ నుండి బిసి ఏ లోకి మార్చాలని ఎమ్మార్వోకు వినతి పత్రం అందించిన ముదిరాజ్ సంఘ సభ్యులు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం ముదిరాజ్ సంఘ సభ్యులు ముదిరాజులను బిసి డీ నుండి బిసి ఏ లోకి మార్చాలని మెట్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం శనివారం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో 2014లో సర్వే ప్రకారం ముదిరాజు సంఖ్య 14 శాతంగా ఉన్నదని మా జనాభాలో కొందరూ మధ్య మత్స్యకారులుగా మరికొందరూ తోటల పెంపకం ఇతరాత్ర వృత్తులపై జీవనం సాగిస్తున్నారని అన్నారు. నూతన ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు ముదిరాజులను బిసి డి నుండి బిసీ ఏ లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని అమలు చేయాలని కోరారు. కోఅపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ఏర్పాటు చేయాలని దానికి 1000 కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం పెద్దన్న, రాష్ట్ర కార్యదర్శి తోకల రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు లెమ్మల రాంబాబు, బల్లపోచమ్మ, రెడ్డివేణి జయరాజ్, మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్, చొప్పరి అంజయ్య, లోలపు గణేష్, సురేష్, తిరుసుల్ల అర్జున్, చొప్పరి రాజేష్, పొన్నం కృష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో గురు పూజోత్సవ వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వేములవాడలో జరిగిన గురు పూజోత్సవ వేడుకల్లో పాఠశాల పూర్వాచార్య దాశరథీ శ్రీ సరస్వతి శిశు మందిర్ వేములవాడ లో గురు పౌర్ణమి సందర్భంగా



గురుపూజోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు తమ ఉపన్యాసాలు, కవితలు, నాటిక ద్వారా గురువు గొప్పతనాన్ని చాటి చెప్పారు. ఈ వేడుకలలో పాఠశాల పూర్వ ఆచార్య శ్రీ చంద్రగిరి దాశరథిని పాఠశాల యజమాన్యం, ఆచార్యులు మాతాజీల బృందం ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీత శ్రీ దాశరథి ఆచార్య మాట్లాడుతూ.... విశ్వానికి జ్ఞానం ని అందించిన వ్యక్తి వేదాలను నాలుగు భాగాలుగా విభజించి సరళీకృతం చేసిన మహర్షి వేద వ్యాసుల వారి జన్మదినమైన ఆషాడ శుద్ధ పౌర్ణమి రోజుని గురు పౌర్ణమి గా ప్రపంచమంతా జరుపుకుంటుందని అన్నారు. శిష్యులు తమ జీవితాల్లో విశిష్ట స్థానంలోకి చేరుకున్నప్పుడే గురువుకి నిజమైన గురు పూజోత్సవం అని, శిశు మందిరాలలో చదువుకోని ఈరోజు మంచి స్థాయిలో ఉన్న బండి సంజయ్, హరీష్ రావు ని ఉదాహరించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వారి వారి తరగతి ఆచార్యులను చిరు సత్కారం చేసి తమ ప్రేమాభిమానాలు చాటారు. ఈ వేడుకల్లో పాఠశాల సమితి కమిటి సభ్యులు గర్శకుర్తి వెంకటేశ్వర్లు, నమిలికొండ నరహరి, గంప రమేష్, పాఠశాల ఆచార్యులు, మాతాజీలు, విద్యార్థిని, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

వేములవాడ నృత్య కళానికేతన్ సేవా సంస్థ జిల్లా సాంస్కృతిక కళాశాల సమాఖ్య కళాకారుల జేఏసి కమిటి ముఖ్య కళాకారుల అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. కళాకారుల జేఏసి కమిటి చైర్మన్ కళా తపస్వి ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ ధూమ్ ధాం కళాకారులను అన్ని విధాలుగా మోసం చేసిందన్నారు. ప్రస్తుతం కళాకారుల కుటుంబాలు రోడ్డున పడి నానా ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వృద్ధ కళాకారులకు వృద్ధాప్య పింఛన్లు రెండు గదుల ఇండ్లను తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించి నెలకు 20వేల గౌరవ వేతనం అందించాలని, ఇందిరమ్మ రాజ్యంలో కళాకారులకు న్యాయం చేయాలని కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో కళాకారుల జిల్లా సమాఖ్య గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, సమాఖ్య కోశాధికారి బుర్రి శంకరయ్య, కళానికేతన్ సేవా సంస్థ ప్రధాన అర్చకులు మానువాడ లక్ష్మీనారాయణ, వేములవాడ అర్బన్ సాంస్కృతిక కళా సంస్థల ఉపాధ్యక్షులు గుమ్మడి రాజేశం గౌడ్, మండల సంస్కృతి కళాశాల కార్యవర్గ సభ్యులు చిలుముల రమేష్, సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు సోమినేని బాలు, కోనరావుపేట మండల సమాఖ్య అధ్యక్షులు నాయని సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏపుగా ఎదిగిన మొక్క జొన్న పంట

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఖరీఫ్‌లో నాటిన మొక్క జొన్న పంట ఏపుగా ఎదిగి ఆశాజనకంగా ఉండటంతో మొక్క జొన్న సాగు చేసిన మండల రైతాంగం ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. మండలంలోని ముస్కాన్‌పేట, గాలిపల్లి, పొత్తూరు, నర్సక్కపేట, పెద్ద లింగాపురం,



దాచారం, రేపాక, కందికట్కూర్ తదితర గ్రామాలలో వర్షాకాలంలో మొక్క జొన్న పంటను సాగు చేశారు. మొక్క జొన్న పంటకు అనుకూలమైన వర్షాలు పడటంతో ఏపుగా ఎదగడంతో రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. మండలంలో దాదాపు 600 ఎకరాలలో మొక్క జొన్న పంట మండలంలో సాగు చేశారని మండల వ్యవసాయాధికారి సురేష్ రెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు. ఈ దశలో మొక్క జొన్న పంటకు కత్తెర పురుగు కాండం తొలిచే పురుగు ఆశిస్తుందని, దాని పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. నివారణకు గాను క్లోరంట్రా నీలి ప్రోల్ ఎస్సీ 0.4మిల్లి లీటర్ ఒక లీటరు నీటిలో కలిపి పైరుపై పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. అవసరాన్ని బట్టి కార్బోఫురాన్ మూడు సిజి గుళికలు ఎకరాన మూడు నుంచి నాలుగు కిలోల ఆకుసుడులలో వేయాలని తెలిపారు. అంతేగాకుండా నత్రజని నేల పదనులోవేసుకోవాలని కూడా రైతులకు ఆయన సూచించారు.

## పాఠశాల ప్రహారీ గోడకు స్థల విరాళం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం రేపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు



ప్రహారీ గోడ నిర్మాణం కోసం గానను స్థలాన్ని గ్రామస్తులు పోతుగంటి రవి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థల విరాళం ఇచ్చిన రవిని ఇల్లంతకుంట మండల రెవెన్యూ అధికారి ఎండి.జావిద్ అహ్మద్ శాలువాతో సన్మా నించి, సత్కరించారు. స్థలం విరాళంగా ఇచ్చిన రవిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట ఎస్ఐ కె.శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి, మాజీ ఎంపిటిసి సుమలత మల్లే శం, ఆర్ఐ షఫీ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మీసాల లీల తదితరులున్నారు.

## సిఎంను కలిసిన ఓరగంటి ఆనంద్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

మానకొండూర్ నియోజక వర్గం ఇల్లంతకుంట గ్రామానికి చెందిన రాష్ట్ర ఆహార భద్ర కమిషన్ సభ్యుడు ఓరగంటి ఆనంద్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం కలిశారు. ఓరగంటి ఆనంద్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మొదటి సారి జరిగిన ఎన్నికలలో మానకొండూర్ నియోజక వర్గం నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ సభ్యునిగా కొనసా గుతు న్నారు. కాగా శాలువాతో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి కమిషన్ సభ్యులతో రాష్ట్రంలో ఆహార భద్రత చట్టం అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నట్లు ఓరగంటి ఆనంద్ తెలిపారు.



## 2014 నుంచి పెండింగ్‌లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

2014 నుంచి పెండింగ్‌లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని మానకొండూర్ నియోజక వర్గ బిజెపి కన్వీనర్ బత్తిని స్వామి అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో కోరారు. 2014 నుంచి సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న పంట రుణాలను మాఫీ చేయాలని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల నుంచి ఈ సమస్య పెండింగ్‌లో ఉందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన లక్ష లోపు రుణాలలో చాలా మందిరైతులకు మాఫీ జరగలేదని, ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతులకు రుణ మాఫీ చేయాలని బత్తిని స్వామి డిమాండ్ చేశారు.



## శుభోదయ పాఠశాలలో హరితహారం

### - మొక్కలు నాటిన విద్యార్థులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతి శుభోదయ ఇంగ్లీష్ మీడియం



పాఠశాలలో హరితహారంలో భాగంగా విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. 24శాతం ఉన్న అడవుల




శాతాన్ని 33శాతంగా పెంచడానికి రాష్ట్ర ప్రభుత వ్ం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలంటే చెట్లు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి పద్మ శ్రీ, సందీప్, వాణి, సరిత, కీర్తన, సౌజన్య, సౌమ్య, వనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## పాఠశాలకు 76వేల రూపాయల విరాళం అందించిన దాతలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలకు గ్రామస్తులు 76వేల రూపాయలు విరాళాలుగా సేకరించి, అందించారు. శనివారం గ్రామ పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వచ్చిన గ్రామ మాజీ సర్పంచ్ తూముకుంట శ్రీలత నరేందర్ రెడ్డి 15,116 రూపాయలు పాఠశాలకు విరాళంగా అందజేశారు. అదేవిధంగా ఇల్లంతకుంట లయన్స్ క్లబ్ సేవా సమితి అధ్యక్షుడు మంద చక్రధర్ రెడ్డి 11,5116 రూపాయలతో ఒక టివి, విద్యార్థులకు బుక్స్, పెన్నులు అందించారు. ఒల్లాల శ్రీనివాస్, 11,116 రూపాయలు, మహిళా గ్రూప్ సభ్యులు 11,800 రూపాయలు, మలమారి బాబు 5వేల రూపాయలు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.సత్యం తన అమ్మ గోనె రాజేశ్వరీ పేరున 20వేల రూపాయలు, జమున బాబులు చెరో వెయ్యి రూపాయలు విరాళంగా పాఠశాలకు అందజేశారు. పాఠశాల అభివృద్ధి కోసం గాను ఈ నిధులు ఖర్చు పెట్టనున్నట్లు ఆదర్శ కమిటీ చైర్మన్ జమున పేర్కొన్నారు. పాఠశాలకు విరాళాలు అందజేసిన దాతలకు ప్రధానోపాధ్యాయులు సత్యం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అనతంరం పాఠశాల ఆవరణలో చెట్లను నాటారు.






## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

ఇల్లంతకుంట మండలం వెల్దిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోన్నతిపై మరో పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులను శనివారం సన్మానించారు. ఎస్.సుధాకర్, కె.రాజ్‌కుమార్‌లు పదోన్నతిపై వేరొక పాఠశాలకు వెళ్లగా, బదిలీపై ఎన్.స్వామి మరో పాఠశాలకు వెళ్లారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.లక్ష్మినారాయణ, మాజీ సర్పంచ్ ఉడతల వెంకటేశం, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు శాలువాతో సన్మానించి, సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది కె.స్వామి రెడ్డి, బొంగోని అనురాధ, హరికృష్ణా రెడ్డి, సురేష్ కుమార్ తదితరులున్నారు.

## ఆత్మీయ సన్మానంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన



మెట్ట సాయి కుమార్ సన్మాన కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఫిషరీష్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్, కాంగ్రెస్ నేతలు లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిషరీస్ చైర్మన్‌తో జిల్లా ఫిషరీస్ అభివృద్ధిపై ప్రశాంత్ చర్చించారు. ఈ కార్యక్రమంలో లింగాల భూపతి, సుద్దాల శ్రీనివాస్ తదితరులున్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయిరాలు సస్పెన్షన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పట్టణంలోని గీతనగర్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ అకస్మిక తనిఖీ చేశారు. అనుమతి లేకుండా విధులుకు గైర్హాజరైన ఉపాధ్యాయిరాలని సప్పెండ్ చేయమని డిఈవో రమేష్ అదేశించాగా వెంటనే విధులకు గైర్హాజరుయిన స్కూల్ అస్టిసెంట్ మ్యాథ్స్ టీచర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్వర్తులు జారీ చేశారు.

# మున్నూరు కాపులు రాజకీయంగా సామాజికంగా ఎదగాలి

### -ప్రజల ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో ఉన్నా

### -ఆత్మీయ సత్కారంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

మున్నూరు కాపులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సత్కారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతోనే తాను ఈ స్థయిలో ఉన్నానన్నారు. మున్నూరు కాపులు సామాజికంగా, ఆర్థికంగా ఎదుగటానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పటికి ఉంటాయన్నారు. శాస్త్ర సాంకేతికలో పోటి పడుతున్న నేటి సమాజంలో విద్య చాల ముఖ్యమని, అందుకు అనుగుణంగా అర్థం చేసుకున్న కాపు బిడ్డలు చదువులో కూడా రాణించడం హర్షించ తగినవిష యమన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం రైతులను ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనని మున్నూరు కాపు పక్షాన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రుణమాఫీకి అర్హులైన వారందరికి రుణమాఫీ జరుగుతుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దన్నారు. దున్నే వాడికే రైతు భరోసా ఇవ్వాలని రైతులు తమ అభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మున్నూరు కార్పోరేషన్‌తో పాటు అన్ని సంఘాలకు ప్రభుత్వం కార్పోరేషన్లను ఏర్పాటు చేసిందన్నారు. బీసీల, మున్నూరుకాపుల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. ఇతర కులాల అభిమానాన్ని చూరగొనిన నాడే రాజకీయంగా ఎదుగుతామన్నారు. రాబోయే రోజుల్లో మీ సంపూర్ణ సహకారాన్ని అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. మీరు చూపిస్తున్న అభిమానం నాకు ఎంతో ఆనందాన్ని కల్గిస్తుందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున మున్నూరుకాపు సంఘ నాయకులు ప్రభుత్వ విప్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు బొప్ప దేవయ్య, మండల శాఖ అధ్యక్షులు కూర సురేష్, రాష్ట్ర నాయకులు కొమిరిశెట్టి తిరుపతి, దుమాల శ్రీకాంత్, గడ్డం నర్సయ్య, అగ్గి రాములు, కిరణ్‌కుమార్, గంట అశోక్, నంది కిషన్, గంట శ్రీనివాస్‌లతో పాటు పలువురు మున్నూరు కాపు సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -ఊరూరా కొనసాగిన రుణమాఫీ సంబరాలు

### -ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఏకకాల రైతు రుణమాఫీపై గంభీరావుపేట మండలం గోరంటాల, రాజేశ్వర్‌రావునగర్, గజసింగవరం, సముద్రలింగాపురం తదితర గ్రామాలలో శనివారం కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి సంబరాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. దేశ వ్యాప్తంగా ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయడంలో విఫలమయిందని ఆరోపించారు. రైతు పక్షపాతి కాంగ్రెస్ పార్టీయని కొనియాడారు. రుణమాఫీ పొందిన పలువురు రైతులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వివిధ గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి మూల రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పర్శరాంలు, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, షోషల్ మీడియా కన్వీనర్ గౌరి శంకర్, ప్రచార కార్యదర్శి ఎడబోయిన ప్రభాకర్, పిట్ల వెంకటి, చంద్రం, బంగ్ల రాజుగౌడ్, జంగం రాజులతో పాటు పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.



# ముద్దసాని దామోదర్ రెడ్డి జయంతి వేడుకలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

శంకరపట్నం మండల కేంద్రంలో మాజీ మంత్రి, స్వర్గీయ ముద్దసాని దామోదర్ రెడ్డి 68వ జయంతి వేడుకలను టిడిపి శంకరపట్నం మండల అధ్యక్షులు ఎండి. సయ్యద్ ఆరీఫ్ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దామోదర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి కమలాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా 3 సార్లు గెలిచి మంత్రిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గోపి వీరమల్లు, గుర్రం శ్రీనివాస్ గౌడ్, గుర్రం నారాయణ, మధుకర్ లు పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు అందజేయాలని ఎమ్మెల్యే, విప్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేత

*బోయినిపల్లి, ప్రభాత వార్త:*

మండల అన్ని గ్రామాల, గ్రామ తాజా, మాజీ సర్పంచులందరూ గ్రామాలలో గత ప్రభుత్వం ఒత్తిడి చేసి, నిర్దేశించిన పనులను అధికారులు సూచించిన అభివృద్ధి పనులకు అప్పులు తీసుకొచ్చి పనులను పూర్తి చేసి ఎంబి రికార్డులు చేసి ప్రభుత్వంకు అప్పగించామని అన్నారు. కానీ 2019 నుండి 2024 వరకు తాజా, మాజీ సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లులు నేటి వరకు బిల్లులు మంజూరు చేయకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, అంతేకాక మా యొక్క భార్యల మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేశామని, మేము తీసుకువచ్చిన అప్పుల వారు కూడా మమ్ములను చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, చేసిన అప్పుల బాధలు పడలేక కొందరు మానసికంగా ఇబ్బంది పడి ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని అన్నారు. బిల్లులు ఒక్కొక్కరికి దాదాపు 15 లక్షల నుండి 50 లక్షల వరకు రావాల్సి ఉంటుందని, అందువలన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామాలలో అన్ని రకముల అభివృద్ధి చేసిన పనుల దృష్ట్యా బిల్లుల తొందరగా మంజూరు చేసి మాజీ సర్పంచ్ లను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కనపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షులు గణుప శివ జ్యోతి, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, కోశాధికారి వెన్నమనేని వంశీకృష్ణ, కార్యదర్శి ఊరడి వంశీకృష్ణ, కార్యదర్శి ఊరడి రాంరెడ్డి, చల్ల నారాయణ, సంయుక్త కార్యదర్శులు వలకొండ వేణుగోపాల్ రావు, కోల నర్సయ్య, కార్యవర్గ సభ్యులు బూర్గుల నందయ్య, సిరికొండ శ్రీనివాస్, తర్రె మనోహర్, ఏనుగుల కేశవరావు, దోమకొండ ఎల్లం, మంతెన సంతోష్ రెడ్డి, ఏశ తిరుపతి, సడిగెల రవీందర్, తాడెపు ఎల్లం, గాండ్ల సుమతి, వెంకట నర్సింహా రెడ్డి, బానోతు రవి నాయక్, పాడి దినాకర్, రంగు రాములు, కట్కం మల్లేశం, గుగులోతు గజన్ నాయక్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే సతీమని జన్మదిన వేడుకలు..

*తిమ్మాపూర్,ప్రభాత వార్త:*

మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సతీమని డాక్టర్ అనూరాధ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ఎల్కపల్లి సంపత్



ఆద్వర్యంలో అలుగునూర్ అంబేద్కర్ సౌరస్తాలో కేకు కోసి, స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం తిమ్మాపూర్ మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటి, కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో పేదలకు, వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో జిల్లా అధికారా ప్రతినిధి ఎల్కపల్లి సంపత్, జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మన్, తిమ్మాపూర్ మండల కార్యదర్శి ఉప్పులేటి రాజు, ఎస్సీ సెల్ మండల అద్యక్షులు రెడ్డిగాని రాజు, నుస్తూలాపూర్ గ్రామశాఖ అద్యక్షులుపొన్నాల చిరంజీవి, అలువాల కుమార్, వరాల అనిల్ నాగారాజు, అనిల్ శంకర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రతి ఒక్క రైతుకు ఇవ్వాలి

### -- బొయిని అశోక్

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణామాఫీ అందజేస్తామని హామీ ఇచ్చిందని, రుణమాఫీ రాని రైతులందరికి




రుణామాఫీ చేయాలని సిఎం రేవంత్ రెడ్డికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొయిని అశోక్ పేర్కొన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం సిపిఐ జనరల్ బాడీ సమావేశం పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొయిని అశోక్ హజరై మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్ లో గ్రామీణ ఉపాధీ హామీ పథకానికి ఎక్కువ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వెంటనే ఉపాధీ హామీ కూలీలకు డబ్బులు చెల్లించాలని, ఈనెల 25వ తేదిన కరీంనగర్ లో జరిగే రాజకీయ శిక్షణ తరగతులకు మండలం నుండి నాయకులు హజరు కావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కన్నం సదానందం, పిట్టల తిరుపతి, జానపట్ల దేవయ్య, పిట్టల రామస్వామి, గోదారి లక్ష్మణ్, మేకల రవి, ఎస్. వెంకటయ్య, డి. రాజు, జయరాజు, అరవింద్, సంపత్, వెంకటయ్య, రవీందర్, ఎండి. బాదుల్ల, రవి, ఒదయ్య, శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువలో దిగి విద్యుత్ లైన్లను సరిచేసిన సిబ్బంది

*మల్యాల, ప్రభాత వార్త:*

ఓ వైపు భారీ వర్షం.... మరోవైపు ఆకస్మాత్తుగా విద్యుత్ లైన్లు తెగి ఏకంగా వరద కాలువలో పడిపోయాయి. శనివారం మల్యాల మండలం మద్దుట్ల విద్యుత్ సబ్ స్టేషన్ నుండి రామన్నపేట, నూకపల్లి వెళ్ళే 11 కెవి విద్యుత్ లైన్లు తెగి వరద కాలువలో పడిపోవడంతో వీటిని సరఫరాకు అంతరాయం కలగగా దీంతో విద్యుత్ లైన్‌మెన్ శ్రీధర్, జూనియర్ లైన్‌మెన్ రమేష్ వరద కాలువలో నీటి ప్రవాహం ఉన్నప్పటికి లెక్క చేయకుండా దిగి తెగిపడిన విద్యుత్ లైన్లను సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం పట్ల పలువురు అభినందించారు.

# కోతిరాంపూర్‌లో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం



- చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని కోతిరాంపూర్ అన్నమనేని గార్డెన్‌లో శనివారం స్త్రీ, మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహికంగా అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల బోధన పరికరాలను పరిశీలించారు. ఆట వస్తువులు, పుస్తకాలను పర్యవేక్షించారు. చిన్నారులకు, గర్భిణీలకు అందించే పోషకాహారం ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్‌లో ఘనంగా అంతర్జాతీయ చెస్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్ ఇ-టెక్నో స్కూల్‌లో శనివారం అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో చెస్ క్రీడకు ప్రత్యేకమైన స్థానం ఉన్నదని, ఈ రకీడను ఆడడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారని, క్రీడల పట్ల యువత చాలా శ్రద్ధ వహిస్తున్నదని, చెస్‌లో నైపుణ్యం పొందడానికై చాలా ఆసక్తి ప్రదర్శిస్తున్నారని చెప్పారు. వేడుకలలో భాగంగా 6,7 తరగతి విద్యార్థులకు పోటీలను స్నేహపూర్వకంగా నిర్వహించి అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు బహుమతులతో పాటు పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలను తెలిపామని చెప్పారు. ఈ పోటీలలో సుమారు 200 మందికి పైగా పాల్గొని వారి మేధాశక్తిని, సృజనాత్మకతను ప్రదర్శించారు. పోటీలు చాలా ఉత్కంటగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోటీ నిర్వాహకులు, వ్యాయామ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న పారమిత విద్యార్థులు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు ఎం.చెగువెరా, ఎం.రాహుల్ 2023 విద్యాసంవత్సరానికి వారి శాస్త్రీయ ఆవిష్కరణలకు గాను స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు అందుకున్నారని పాఠశాల డైరెక్టర్ హన్మంతరావు తెలిపారు. డాక్టర్ కెవిఆర్ సైంటిఫిక్ సొసైటీ హైదరాబాద్ వారు హైదరాబాద్‌లోని బిర్లా సైన్స్ మ్యూజియంలో ఈనెల 13న నిర్వహించిన 24వ వార్షిక సైన్స్ అవార్డుల సందర్భంగా ఈ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, పుణె మాజీ డైరెక్టర్ డాక్టర్ ప్రియా అబ్రహం, జయక ఎంటర్‌ప్రైజెస్, న్యూఢిల్లీ జాయింట్ మేనేజరింగ్ డైరెక్టర్ శ్రీ పార్థో ప్రతీమ్‌లు చిన్నారులను సర్టిఫికెట్, మెడల్స్‌లతో పాటు రూ.10వేల నగదు బహుమతితతో సత్కరించారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద్‌రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వియుఎం ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్‌లు, పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందించారు.



# ప్రజాపాలన సేవా కేంద్రంను సందర్శించిన జిల్లా కలెక్టర్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ అన్నారు.శనివారం జిల్లా సమీకృత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అరు గ్యారంటీలోని వంట గ్యాస్ సిలిండర్ రాయితి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తదితర పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించే దిశగా చర్యలు తీసుకుంటన్నామని తెలిపారు. పలు కారణాల వల్ల ఉచిత విద్యుత్,సబ్సిడి గ్యాస్ సిలిండర్ పొందలేక పోతున్న అర్హులైన దరఖాస్తుదారులు ప్రజాపాలన సేవా కేంద్రాలను వినియోగించుకోవాలని అన్నారు. వివిధ పనుల నిమిత్తం సమస్యలు విన్నవిస్తూ ఆర్జీల సమర్పించేందుకు అను నిత్యం ఐడిఓసి వారికి సైతం ప్రజాపాలన సేవా కేంద్రం అందుబాటులో ఉండాలని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కలెక్టరేట్‌లోని సేవా కేంద్రం ప్రభుత్వ కార్యాలయాల పని దినాలలో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటుదని తెలిపారు. ఈ డేటా సవరణ కోసం వచ్చే దరఖాస్తుదారులు తమ వెంట రేషన్ కార్డ్ ఆధార్ కార్డు ,విద్యుత్ సర్వీస్ కనెక్షన్ నెంబర్ గ్యాస్ కనెక్షన్ నెంబర్ ఎల్‌పిజి కస్టడి ఐడి మొబైల్ నెంబర్ తమ వెంట తీసుకురావాలని సూచించారు. కలెక్టర్ వెంట డిపిఆర్‌వో వంగరి శ్రీధర్,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో వైభవంగా బోనాల పండుగ సంబరాలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ భగత్ నగర్ అద్విత ఇంటర్నేషనల్ పాఠశాలలో శనివారం బోనాల పండుగను విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారలు అమ్మవారి వేషధారణలతో, పోతరాజుల వేషాలతో నృత్యాలు చేస్తూ బోనాలను ఊరేగింపుగా వెళ్లి ఆషాడ మాసం అమ్మవారికి మొక్కులను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ సౌగాని అనుదీప్ మాట్లాడుతూ.. ఆషాడ మాసంలో జరిగే ఈ బోనాల ఉత్సవాలు పూర్వకాలంలో వర్షాకాలం ఆరంభంలో వచ్చే కలరా, అతిసారం తదితర వ్యాధులు ప్రబలకుండా వేపాకు, పసుపు కుంకుమలతో అమ్మవారిని పూజించే సంప్రదాయం ఉందని, ఈ పండుగ ద్వారా ప్రజలందరూ ఆయురారోగ్యాలను కలిగి ఉండాలని నమ్మకంతో, ఈ బోనాల పండుగ ద్వారా అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కుకునేవారని తెలిపారు. ఇలాంటి పండుగలు పాఠశాలలో జరపడం వలన విద్యార్థులకు మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునేలా, వారసత్వం అందించడమే లక్ష్యంగా జరపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఆర్విన్‌ట్రీలో అంతర్జాతీయ చదరంగ దినోత్సవం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** అంతర్జాతీయ చదరంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ ఆర్విన్‌ట్రీ పాఠశాలలో శనివారం చదరంగం పట్ల అవగాహన, పోటీలను నిర్వహించారు. పాఠశాలల చైర్మన్ బి.రమణరావు మాట్లాడుతూ.. చెస్ వల్ల ఎన్నో లాబాలున్నాయన్నారు. ఈ ఆట వల్ల మనషిలోని మేధా శక్తి పెరుగుతుందని అన్నారు. ఆర్విన్‌ట్రీలో విద్యార్థులకు ఈ విధంగా అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ విధంగా ఎన్నో చెస్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని చైర్మన్ బి.రమణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి.విజయలక్ష్మి, వైస్‌ప్రిన్సిపాల్ టి.జాయిస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అంగన్ వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎంపిడివో బాబు

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించి పాఠశాలలో వసతులను ఎంపిడివో బాబు పరిశీలించారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతపై పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఎంపిడివో బాబు, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఎంపిటిసి లక్ష్మి రవీందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డితో కలిసి అక్షరాభ్యాస



కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలకు విద్య, ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో బాబు మాట్లాడుతూ.... అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు చేస్తున్న కృషిని అభినందించారు. ప్రభుత్వ పథకాలను, వనరులను సక్రమంగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. అక్షరాస్యత కార్యక్రమం అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన



పథకంతో పాటు సౌకర్యాలను ఎంపిడివో బాబు పరిశీలించారు. డిజిటల్ తరగతులు, సబ్జెక్ట్ వారీగా బోధన పద్ధతులను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడగగా వారి సమాధానాలను అభినందించారు. అంతేకాకుండా గ్రామంలో నీరు నిలిచి ఉన్న ప్రాంతాలను గుర్తించి దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ పిచికారి చేయాలని అధికారులను ఆదేశించి పలు అంశాలపై సూచనలు, సలహాలు అందించారు. ఈ చొరవ కమలాపూర్ మండలంలో అక్షరాస్యత, వైద్యం, విద్యను ప్రోత్సహించడంలో ఎంపిడివో బాబు, స్థానిక అధికారులు నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఇటువంటి కార్యక్రమాలు, తనిఖీలను నిర్వహించడం ద్వారా వారు ఈ ప్రాంతంలోని పిల్లలు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించడం, వారి జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో రమేష్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఎంపిటిసి లక్ష్మి రవీందర్, జడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపాల్, టీచర్స్, సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు కోమల, లక్ష్మి, కవిత, జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మక్క, తల్లిదండ్రులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం పురోగతిని సమీక్షించిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగ పద్మజ

**కమలాపూర్, ప్రభాత వార్త:**
వన మహోత్సవం కార్యక్రమం పై కమలాపూర్ మండలంలో ఉపాధి హామీ సిబ్బందితో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగ పద్మజ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. వారు ఉపాధి హామీ సిబ్బందికి, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఈ క్రింది మార్గదర్శకాలను అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వన మహోత్సవం కార్యక్రమం కింద ప్రతి గ్రామంలో 5వేల మొక్కలు నాటాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఐదుగురు రైతులను పండ్ల తోటలు చేపట్టేలా ప్రోత్సహించాలని, ఉపాధి హామీ పథకం కింద రైతులు, మామిడి, మునగ, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్ల తోటలతో పాటు యూకలిప్టస్, మలబార్ వేప, టేకు వంటి తోటలను కూడా తీసుకోవచ్చునని అన్నారు. ఇప్పటికే ఆయిల్ ఫామ్ తోటలు చేపట్టిన రైతులు కొబ్బరి తోటలను కూడా చేపట్టవచ్చన్నారు. వరి రైతులు కూడా తమ పొలాల గట్ల వెంబడి కొబ్బరి మొక్కలు నాటడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. జూలై 25లోగా ప్రతి గ్రామంలో 5వేల మొక్కలను నాటాలనే లక్ష్యాన్ని పూర్తి చేయాలని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ వ్యవసాయ అధికారులు కలిసి రైతులకు అవగాహన కల్పించి లక్ష్యాన్ని చేరుకోవాలని, లక్ష్యాన్ని చేరుకోని



ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకుంటారని ఎంపిడివో, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండల కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించిన అన్ని రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను ఆదేశించారు.

# ప్రజల మద్ధతు... ఆశీర్వాదంతో దేశంలో మూడోసారి మోడీ ప్రభుత్వం

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:**
స్వతంత్ర భారతదేశ చరిత్రలో నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ పదవి బాధ్యతలు చేపట్టారని, దేశ ప్రజలంతా బిజెపి ప్రధాని మోడీ పాలనపై విశ్వాసంతో ఉన్నారని, ప్రజల మద్దతు ఆశీర్వాదంతోనే దేశంలో బిజెపి శకం నడుస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ విస్తృత కార్యవర్గం సమావేశం శనివారం హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 7 నెలల కాలంలోనే ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ లెక్కలేని హామీలు ఇచ్చిందని, ప్రధానంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజానీకాన్ని నమ్మించి మోసం చేసిందన్నారు. ఆరు గ్యారంటీలలో ఏ ఒక్క స్కీమ్ సక్రమంగా అమలు చేయలేదని, అన్ని పథకాలకు కండిషన్లు పెడుతూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసిన అడ్డగోలు వాగ్దానాలను నమ్మిన ప్రజలు కాంగ్రెస్ కు ఓటేసి గెలిపిస్తే ఆ పార్టీ ఏడు నెలల్లోనే నియంతృత్వ పోకడలు పోతుందని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ అందించే స్కీం విషయంలో గందరగోళ పరిస్థితులు తలెత్తున్నాయని, 200 యూనిట్ల వరకు ఉచితమని చెప్పి మళ్ళీ బిల్లులు జారీ చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ పథకం, చేయూత స్కీం, యువ వికాసం పథకం లాంటి అనేక పథకాలు అమలు ఊసే ఎత్తడం లేదని అన్నారు. జిల్లాలో కుక్కలు, కోతులు ఎక్కువయ్యాయని, సీజనల్ వ్యాధుల పట్ల అధికారులు పట్టించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, వాసాల రమేష్, జిల్లా బాధ్యులు మాడ వెంకట రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, సాయిని మల్లేశం, సంపత్ రావు, గుర్రాల వెంకట రెడ్డి, కల్లెం వాసుదేవ రెడ్డి, రాపర్తి ప్రసాద్, నరసింహా రాజు, బింగి కరుణాకర్, బొంతల కళ్యాణ్ చంద్ర, కటకం లోకేష్, సమ్మిరెడ్డి సత్యనారాయణ, జానపట్ల స్వామి, మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి నిర్మల, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. ముజీబ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెవైఎం, కిసాన్, మైనార్టీ మోర్చాల అధ్యక్షులు దుర్శటి సంపత్, అన్నాడి రాజిరెడ్డి, సమీ పర్వేజ్, కార్పొరేటర్లు కొలగని శ్రీనివాస్, పెద్దపల్లి జితేందర్, కాసర్ల ఆనంద్, వంగల పవన్, నాగసముద్రం ప్రవీణ్, బండ రమణ రెడ్డి, ఉప్పరపల్లి శ్రీనివాస్, పుప్పాల రఘు, సింగిరాల రామారాజు, శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, రాము, వినోద్, రాజు, కుమార్, అసెంబ్లీ కన్వీనర్లు గౌతం రెడ్డి, శ్రావణ్, లక్ష్మారెడ్డి, హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, రూరల్ అధ్యక్షులు రాముల కొమురయ్య తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, వివిధ మండలాల అధ్యక్షులు, మోర్చాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్ వార్త**

# కేశవరావుకు శుభాకాంక్షలు తెలిపిన పొనగంటి, తుమ్మేటి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి కేశవరావు ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమించగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కేశవ రావును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ చదువు నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పంటలను కాపాడేందుకు కల్వర్టును ఏర్పాటు చేయండి

## రైతుల విన్నపం

**కమలాపూర్, ప్రభాత వార్త:**
కమలాపూర్ మండలం గుండేడు నుండి వంగిడిపల్లి గ్రామాన్ని కలిపే మా రోడ్డుకు కల్వర్టు ఏర్పాటు చేసి పంట నష్టం జరగకుండా చూడాలని రైతులు కోర ఎతున్నారు. కల్వర్టు ఇన్స్టాలేషన్ కోసం వచ్చిన పైపుల ను, రాజకీయ జోక్యం చేసి కల్వర్టును నిర్మించకుండా వచ్చిన పైపులు వెనక్కి వెళ్ళే విధంగా చేశారు. దానితో కల్వర్టు నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయం పై



కలెక్టర్ కు విన్నవించగా న్యాయం జరగలేదు. కల్వర్టు పైపులను ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణం చేపట్టి అనేక మంది రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకు పంట నష్టాలను నివారించాలని గుండేడు గ్రామ రైతులు జి. రఘు, ఇతర రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అమ్మ మాట - అంగన్‌వాడీ బాట

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో అమ్మ మాట - అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన, ప్రీ స్కూల్ కార్యక్రమాన్ని పిల్లలతో కలిసి తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బాల్య సంరక్షణ, విద్య(ఈసిసిఈ) పై అవగాహన కల్పించి ప్రీ మెటీరియల్ ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ టీచర్ జి. భారతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని గ్రామ గ్రామాన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘాన్ని నిర్మాణం చేసి, దళితుల అభివృద్ధి, అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు ఉదయం 9.30గంటలకు జిల్లా కేంద్రంలోని కునారం రోడ్డు ఆర్కె గార్డెన్‌లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్‌ప్రెసిడెంట్ బొంకూరి మధు, జిల్లా అధ్యక్షుడు లంక సదయ్య తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మి నారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్, పెద్దపల్లి డిసిపి చేతన, సంఘం జాతీయ కో ఆర్డినేటర్ ఎస్. వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ హాజరవుతున్నారని, ప్రధాన వక్తగా బహుజన వ్యవస్థాపక అధ్య క్షుడు, హైకోర్టు అడ్వకేట్ కదిరె కృష్ణతోపాటు పలువురు మేధావులు పాల్గొంటున్నట్లు తెలిపారు. శిక్షణ తరగతులను సద్వినియోగంచేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## డ్రగ్స్ వద్దు... ప్రాణం ముద్దు

**- మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్ చిత్తు**

**- పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

డ్రగ్స్ వద్దు... ప్రాణం ముద్దని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే భవిష్యత్ చిత్తవుతుందని, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని




పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ సూచించారు. పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా గాయత్రి జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, భవిష్యత్‌పై దృష్టి సారించి, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూఓ రౌఫ్ ఖాన్, రూరల్ ఎస్ఐ మల్లేష్, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళాశాల విద్యార్థులు, కళాశాల లెక్చరర్స్ తదితరులున్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో గ్రీన్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో గ్రీన్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పిల్లలంతా ఆకుపచ్చ దుస్తులను ధరించి, అందరినీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రజలు నిత్యం తమ అవసరాల కోసం అధిక సంఖ్యలో చెట్లను నరకడం మూలంగా పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని, చెట్లు లేకపోవడం వల్ల మనం స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా పీల్చుకోలేని పరిస్థితిలో ఈ రోజు ఉన్నామని అన్నారు. ప్రకృతి అంతా ఆకుపచ్చగా మారాలంటే విరివిగా మొక్కలు నాటడమే ఏకైక మార్గమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మనం చేయాల్సిన పనులు మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాలను పాఠశాల పిల్లలకు అవగాహన కల్పించేలా గ్రీన్ డే నిర్వహించడం పట్ల యాజమాన్యంను ఆయన అభినందించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజన శ్రీనివాస్, ప్రిన్సిపల్ విజయ్‌లతో కలిసి పిల్లలకు, వారి తల్లిదండ్రులకు సుమారు వెయ్యి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రజీయుద్దీన్, పిఈటిలు నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## పెద్దపల్లి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

గత కొద్ది రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ ఇరిగేషన్ కెనాల్‌పైన నిర్మించుకున్నటువంటి గృహాలు కొద్ది రోజులు నుంచి



కురుస్తున్న వర్షాల కారణంగా కూలిపోయాయి. దీంతో ప్రతి ఇంటిని పరిశీలించి, ఎమ్మెల్యే, చైర్ పర్సన్ ఆదేశాల మేరకు బాధితులను మున్సిపల్ కార్యాలయంలోని పునరావాస కేంద్రానికి తరలించామని, వారికి భోజన, ఇతర సదుపాయాలు కల్పించామని తెలిపారు. అనంతరం రంగంపల్లి రాజీవ్ రహదారి వద్ద దెబ్బ తిన్నటువంటి కల్వర్టును పరిశీలించి, వర్షాల కారణంగా దెబ్బ తిన్నటువంటి పైపులను తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఏఈని ఆదేశించారు. రానున్న రెండు రోజులలో అతి భారీ వర్షాలు ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే హెల్ప్‌లైన్ నెంబర్ 6303127484 నెంబర్‌కు సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మెనేజర్ శివ ప్రసాద్, ఏఈ సతీష్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది శంకర్, భూమేష్ తదితరులున్నారు.

## ఘనంగా శాఖంబరి ఉత్సవాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియాలో నెలకొన్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా వివిధ



కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అమ్మవారిని, ఆలయాన్ని అలంకరించి, శాఖంబరి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్, జీఎంల సతీమణులు, ఆలయ కమిటీ సభ్యులు, లేడీస్ క్లబ్ సభ్యులు బోనాలు ఎత్తుకొని ప్రదర్శనగా, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలో లలిత సహస్ర నామముల పారాయణం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎంల సతీమణులు ఆర్జీ 2 మాలతి సూర్యనారాయణ, ఆర్జీ 3 కృష్ణవేణి, చిలక లక్ష్మి శ్రీనివాస్, బీనాసింగ్, లేడీస్ క్లబ్ మహిళలు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గోరింటాకు వేడుక

**- బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక గోరింటాకు వేడుక అని బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి అన్నారు. గోదావరిఖని మార్కండేయకాలనీ, గణేష్ నగర్‌లో శ్రీ లక్ష్మి గణపతి మిత్ర మండలి సభ్యులు ఏర్పాటు చేసిన గోరింటాకు వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ఆషాడ మాసంలో మహిళలు గోరింటాకు పెట్టుకోవడం అనేది అనాథిగా వస్తున్న ఆచారమని, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకని అన్నారు. అనంతరం గోరింటాకు పెట్టుకొని, ఆట పాటతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలోశ్రీ లక్ష్మి గణపతి మిత్ర మండలి మహిళలు గుర్ర వీణ, సత్యవతి, శ్రీదేవి, రమాదేవి, వినోద, శ్రీలత, సౌజన్య, శశి రేఖ, పద్మజ, హారిక, కల్యాణి, సునీత, ఉమా, శారద తదితరులున్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## గోదావరిఖనిలో నిరుపేదలకు అన్నదానం

**- తబితా ఆశ్రమంలో ఘనంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జన్మదిన వేడుకలు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే యువ నేత, పేదల పక్ష పాతి, కర్షక, విద్యార్థి, యువత వ్యతిరేక



విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న వ్యక్తి పెద్దపల్లి జిల్లా సిపిఐ కార్యదర్శి తాండ్ర సదానందం అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్, నాయకులు సుద్దాల అనురాజు అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం జన్మదిన వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం రామగుండం పట్టణంలోని తబితా ఆశ్రమంలో వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందంచే జన్మదిన కేకును కట్ చేయించారు. ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు.

## రైతు సదస్సును జయప్రదం చేయండి

**- సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నేడు గోదావరిఖని సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో జరిగే రైతు సదస్సును జయప్రదం చేయాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రజలు బతకడానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. రైతు సమస్యల పరిష్కారం కోసం తెలంగాన రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగులు మల్లన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు ప్రొఫెసర్‌లు హరగోపాల్, కోదండ రాం, కాసిం, భారత్ బచావో నాయకులు గాదె ఇన్నారెడ్డి, డాక్టర్ గోపినాథన్, తిరుపతయ్య, ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్‌తోపాటు పలువురు పాల్గొంటారని, రైతులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు విజయవంతం చేయాలని కోరారు.



# మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కొత్తూరి మహేష్ నియామకం







– పార్టీ కోసం పనిచేసిన వారికే పట్టం

– మార్కెట్ గిరిపై మొదటి దళిత చైర్మెన్

– నిజాయితీగా వ్యవహరించిన ఎమ్మెల్యే మేడిపలి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మెన్‌గా చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరి మహేష్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం చొప్పదండి శాసన సభ్యులుమేడిపల్లి సత్యం ప్రతిపాదనల మేరకు మార్కెట్ కమిటీని ప్రకటించారు. ఈ మేరకు కొత్తూరి మహేష్ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా, వైస్ చైర్మెన్‌గా మునిగాల రాజేందర్ పాలకవర్గ సభ్యునిగా చుప్పశ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి, జక్కుల అనిల్‌కుమార్, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, ఎల్లాల ఆదిరెడ్డి, జాతరగొండ ఒదయ్య, చిలుక సంజీవ్, కొత్తపల్లి నవీన్, యంసాని సాంబయ్య, పట్టూరి కిషన్, సింగిల్ విండో చైర్మెన్ జిల్లా మార్కెటింగ్ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయశాఖ చైర్‌పర్సన్ మున్సిపాలిటీలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లిసత్యం, మార్కెట్ కమిటీ చైర్మెన్ దళితులకు రిజర్వేషన్ కావడంతో పోటీలో ఉన్న వారికి ముందస్తుగానే పార్టీ కోసం ఎవరైతే కష్టపడి పనిచేస్తారో, వారికే పట్టం కడుతానని సూచించారు. కొత్తూరి మహేష్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా ఉంటూ పార్టీ అభ్యున్నతి కోసం ఆహర్నిషలు కృషి చేసారు. కాంగ్రెస్ పార్టీ గత పది సంవత్సరాలు అదికారంలో లేని సమయంలో పార్టీ ఉనికి కోసం అందరి నాయకులతో కలిసి పనిచేశారు. ఆయన సామాజిక సేవలో కూడా తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. నిరుపేద కుటుంబంలో ఎవరైనా మృతి చెందితే వారికి బియ్యం బ్యాగులు నగదును అందజేస్తూ వారి కుటుంబానికి బాసటగా నిలిచారు. ఆయన ఇప్పటివరకు సుమారు ఐదువందల కుటుంబాలకు పైగా బియ్యాన్ని అందజేశారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటికి మొట్టమొదటి చైర్మెన్ రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించగా, ఒకసారి బిసి వర్గానికి రావడం జరిగింది. ప్రభుత్వం మార్కెట్ కమిటీలలో రిజర్వేషన్ కల్పించడంతో మొదటి దళిత మార్కెట్ చైర్మెన్‌గా కొత్తూరి మహేష్ రికార్డుకు ఎక్కనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన మార్కెట్ కమిటి చైర్మెన్ పాలకవర్గం మాట్లాడుతూ పార్టీ అభ్యున్నతి కోసం, రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని అన్నారు. వారి ఎన్నికకు సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గౌడ్, వ్యవసాయశాఖమంత్రి, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి నియామకంలో ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం నిజాయితిగా వ్యవహరించి పలువురి కాంగ్రెస్ నాయకుల ప్రజల మన్ననలను పొందారు. ఎలాంటి ప్రలోభాలను ఆశించకుండా నిజాయితిగా వ్యవహరించి మార్కెట్ కమిటిని ఎంపిక చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో మార్కెట్ గిరిని ఆశించే వారు కాసుల చూపందే నియామకాలు కాలేదని పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# చొప్పదండి వార్త



## కెసిఆర్ వల్లె నామినేటేడ్ పదవుల్లో రిజర్వేషన్లు

– మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్



**చొప్పదండి ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు మార్కెట్ కమిటి నామినేటేడ్ పదవుల్లో రిజర్వేషన్లను ప్రవేశపెట్టడంతోనే అన్ని సామాజిక వర్గాలకు న్యాయం దక్కిందని మార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. మార్కెట్ కమిటి చైర్మెన్ గిరిపై గతంలో ఎప్పుడు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు ఉండేవారని అన్నారు. కెసిఆర్ రిజర్వేషన్ ప్రకటించడంతో బిసి వర్గం నుండి తానే ఎన్నికైనని గుర్తు చేశారు. ప్రస్తుతం చొప్పదండి చైర్మెన్ గిరి దళిత రిజర్వేషన్ అవడంతో అది కెసిఆర్ కల్పించిన రిజర్వేషన్‌తోనే అయ్యారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగిల్ విండో చైర్మెన్‌ల ఎంపికలో కూడా రిజర్వేషన్లను కల్పించాలని కోరారు.

## చొప్పదండి నూతన ఎస్సైగా అనూష

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి నూతన ఎస్సైగా జి. అనూష నియామకం అయ్యారు. ఈ మేరకు పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి ఉత్తర్వులను అందజేశారు. చొప్పదండిలో విధులు నిర్వర్తిస్తున్న ఉపేంద్రచారిని కరీంనగర్ ట్రాఫిక్ విభాగానికి బదిలి చేసారు. నూతన ఎస్సై అనూష గతంలో చొప్పదండి నియోజక వర్గంలోని రామడుగులో ఎస్సైగా విధులను నిర్వర్తించి ప్రత్యేకతను చాటుకుంది. చొప్పదండి ఠాణాలో రెండవ మహిళా ఎస్సైగా బాద్యతలు చెపట్టబోతున్నారు. మొదటి మహిళా ఎస్సైగా ప్రస్తుత ఎసిపి మాదవి చొప్పదండి పోలీస్‌స్టెషన్‌లో మొదటి మహిళా ఎస్సైగా విధులను నిర్వర్తించారు. సోమవారం చొప్పదండి ఎస్సైగా జి. అనూష బాద్యతలను స్వీకరించే అవకాశం ఉంది.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

– సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే మానవ మనుగడ కొనసాగుతందని సిద్దార్థ విద్యా సంస్థల అదినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్దార్థ ఉన్నత పాఠశాలలో పచ్చదనం పరిశుభ్రత అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి వారి ఇంటిముందు ఇంటి అవరణలో ఉన్న ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని విద్యార్థులకు సూచించారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాద్యత కూడా తీసుకోవాలని అన్నారు. నేడు నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదిగినప్పుడే వాతావరణం సమతుల్యత దెబ్బ తినకుండా ఉంటుందని



అన్నారు. వృక్షాలకు మానవ జీవితానికి అవినాబావ సంబంధం ఉందని అన్నారు. చెట్ల వల్ల మనకు ఎన్నో లాభాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రదర్శలు అకట్టుకున్నాయి. పచ్చదనం పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ కవ్వంపల్లి అనురాధకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధ జన్మదినం సందర్భంగా శనివారం మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌కు తరలి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ అనురాధ జన్మదిన వేడుకల సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం శాలువ కప్పి ఘనంగా సన్మానం చేశారు. మండల కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ డాక్టర్ అనురాధ పేద ప్రజలకు ఎంతోమందికి ఉచితంగా వైద్యసేవలు అందించారని తెలిపారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, డీసీసీ కార్యదర్శి గసిగంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఒదెలు, జడల రమేష్, ఏడవ డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశంగౌడ్, గుజ్జ ప్రభాకర్, బుర్ర శ్రీకాంత్‌గౌడ్, కొండ్ర సురేష్ పాల్గొన్నారు.



## సాంస్కృతి సంప్రదాయలను విద్యార్థి దశనుండి అలవర్చుకోవాలి

– కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్

**చొప్పదండి ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యార్థి దశనుండే సాంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాల కరస్పాండెంట్ నాగోతు వినోద్‌కుమార్ అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో మెహంది పోటీలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో ఆషాడ మాసం సందర్బంగా బోనాల పండుగను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ విశిష్టతను గ్రామ దేవతల ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా మాజీ కోశాధి కారి కుర్మచలం రత్నాకర్, ఉపాధ్యాయులు విజయశ్రీ, శైలజ, రజిత, రమాదేవి, కరుణ, అనిత, సుజాత, వెన్నెల, రేఖ, పద్మ, పాల్గొన్నారు.



## వీణాధరి పాఠశాలలో బోనాల పండగ



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్బంగా బోనాల పండుగను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తిశ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి నారికేలాన్ని సమర్పించి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు తెలంగాణ సంప్రదాయంగా పసుపు, కుంకుమ, వెపరిల్లలతో అలంకరించిన బోనాలను నెత్తిపై ఎత్తుకుని పాఠశాల నుండి పట్టణంలోని పురవీదులగుండా ర్యాలీగా వెళుతూ గ్రామదేవతకు బోనాలను సమర్పించారు. ఈ సందర్బంగా విద్యార్థులు నృత్యాలు పోతరాజుల విన్యాసాలు ఆకర్షించాయి. ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు బోనాల పండగ విశిష్టతను తెలుపాలనే ఉద్దేశంతోనే బోనాల పండగను నిర్వహించామని అన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులను సర్వతోముఖాభివృద్ధిగా తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు.

# ఒకే దఫాలో రైతు రుణ మాఫీ

## - ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకే దఫాలో రైతు రుణ మాఫీ చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలోని రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏక కాలంలో రుణ మాఫీ చేశారని, మళ్లీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక కాలంలో రుణ మాఫీ చేసి, రైతు రుణాన్ని తీర్చుకున్నాడని అన్నారు. రైతు రుణ మాఫీ పట్ల ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని, దేశ చరిత్రలో భారత దేశం ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఒక మోడల్ కాబోతుందని అన్నారు. గతంలో గుజరాత్ మోడల్ అన్నారు నేడు తెలంగాణ మోడల్ కాబోతుందని, రైతుల ఖాతాలో ఏక కాలంలో రుణ మాఫీ జరగడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. గతంలో వైఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు యూపిఏ చైర్ పర్సన్‌గా సోనియా గాంధీ వన్‌టైమ్ సెటిల్మెంట్ చేశారని గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు రేవంత్ రెడ్డి హయాంలో వన్‌టైం సెటిల్మెంట్ రైతులకు రుణ మాఫీ అయిందని అన్నారు. రైతులకు రుణ మాఫీ కింద రాష్ట్రంలో సుమారు 7వ వేల కోట్లు లక్ష లోపు రుణ మాఫీ తీసుకున్న రైతులకు 11.50లక్షల పైచిలుకు, సిరిసిల్ల జిల్లా పరిధిలో 23వేల మంది, వేములవాడ నియోజక వర్గ పరిధిలో 11వేల పైచిలుకు మంది రైతులకు 136 కోట్ల మాఫీ చేయడం జరిగిందని అన్నారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి తుక్కుగూడ మహాసభలో సోనియా గాంధీ ఇచ్చిన రెండు లక్షల రుణ మాఫీ హామీ మేరకు ఈ రోజు రుణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. మొన్నటి రోజున రూపాయి నుంచి ఒక లక్ష రూపాయల లోపు రుణ మాఫీ చేయడం జరిగిందని, ఈ నెలాఖరులోగా లక్ష నుంచి 1.50లక్షల లోపు రుణ మాఫీ చేయడం జరుగుతుందని, తదుపరి ఆగస్టులో 1.50లక్షల నుంచి 2లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ రుణ మాఫీ ద్వారా మరోసారి రైతులకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న ప్రేమ నిరూపించిందని అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా రైతులకు రుణ మాఫీ చేశామని, గ్రామాల్లో ఊరేగింపుగా రైతు వేదికల వద్దకు వెళ్లడం చూస్తుంటే దసరా రోజు జంబి గద్దెకు వెళ్లడం గుర్తుకు వస్తుందని అన్నారు. కొంత మంది రైతులకు రుణ మాఫీ కాలేదంటున్నారని, వారికి కచ్చితంగా రుణ మాఫీ అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లుగా రైతై ఉండి రైతుకు భూమి ఉండి పాస్ పుస్తకంపై రుణ మాఫీ పొందడమే అర్హతగా పరిగణిస్తామన్నారు. మాఫీ కానీ, పేర్లు తప్పిపోయిన రైతులకు గ్రీవెన్స్ సెల్ ద్వారా అర్జిలు స్వీకరించి, మాఫీ చేస్తామని అన్నారు. నేడు రైతు బంధును రైతు భరోసాగా మార్చి నిజమైన రైతులకు రైతు భరోసా అందజేస్తున్నామని అన్నారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, నాయకులు సత్తి రెడ్డి, గంగారెడ్డి, రంజిత్ కుమార్, మ్యాకల గణేష్, లక్ష్మిరాజం, ముసుకు ముకుంద రెడ్డి తదితరులున్నారు.



# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన గోలి లచ్చవ్వ, గోలి దేవయ్య, బొడ్డు దేవయ్య, పెంట రామయ్య, జోగాపూర్ గ్రామానికి



చెందిన అందాసు మల్లయ్య, బైరి పెద్ద రాములు, నాగం శంకర్, కిష్టంపేట గ్రామానికి చెందిన సుకినే మంగలు ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాలను శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆది శ్రీనివాస్ వెంట నాయకులు చింతపంటి రామస్వామి, నాగం కుమార్, మ్యాకల గణేష్, నాగం శ్రీనివాస్, గంగారెడ్డి, సత్తిరెడ్డి, బాణాల రవీందర్ రెడ్డి, దాసు, పుల్కం మోహన్, రవి తదితరులున్నారు.

## భారీ వర్షాల పట్ల జాగ్రత్తగా పాటించాలి

## ఎస్సై చిర్ర సతీష్

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రాష్ట్ర వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపిన సందర్భంగా జగిత్యాల జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ చెయ్యడం జరిగిందని ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు వెళ్లవద్దని తగు జాగ్రత్తలు పాటించాలని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాగులు,చెరువులు,కాలువలు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉంటుందని,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని వైర్లను గాని చేతులతో తాకవద్దని,చెరువులు,కాలువల వద్దకు మత్స్యకారులు,ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లవద్దని ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,చెరువుల వద్దకు వెళ్లవద్దని అన్నారు.ఏవైనా సమస్యలు ఉంటే 8712656826 కు లేదా 100కి కాల్ చేయాలని అన్నారు.

## ఆగస్టు 5 లోపు రైతు భీమాకు దరఖాస్తు చేసుకోండి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలో 2024 - 25 సంవత్సరానికి పట్టా కలిగి 18 నుండి 59 సంవత్సరాలు నిండిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి గణేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామిని ఆధార్ కార్డు జత చేసి సంబంధిత రైతు వేదికల్లో ఆగస్టు 5 లోపు అందజేయాలని కోరారు.

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను,వారి ఆశలు,ఆశయాలను నెరవేర్చాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం స్థానిక ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బాగోజి ముఖేష్ ఖన్నా ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ వాడితే కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ జ్యోతిలక్ష్మణ్ పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని,యువత మత్తుకు బానిసై వారి ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారమవుతుందని ,ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.




## ఓల్డ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ ఆధ్వర్యంలో కేంద్ర పర్యావరణ,అటవి



శాఖ సహకారంతో జగిత్యాల జిల్లా స్థాయిలో జరిగిన సస్టైనబుల్ లైఫ్ స్టైల్ ఒకరోజు వర్క్ షాప్‌లో ఎల్ఈడి ట్యూబ్లైట్లను సొంతంగా తయారు చేసి ప్రశంసాపత్రాలు పొందిన పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులు ఎ.దీక్షిత్ 9వ తరగతి,వి.ఉదయ్ 9వ తరగతి,ఎస్.చరణ్ 8వ తరగతి,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ గైడ్ టీచర్ మల్లికార్జున్ ఉపాధ్యాయులు ఆనందరావు,పద్మ,విద్యాదేవి శ్రీనివాస్,హరిత అరుణసురేంధర్,సావిత్రి శ్రీనివాస్,మునీంద్ర పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు తీసుకున్న మాజీ రాజ్యసభ సభ్యులు కేశవ్ రావును శనివారం వారి నివాసంలో మాజీ మంత్రి రాజేశంగౌడ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# అబద్దాలతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

## 6 గ్యారెంటీల అమలులో విఫలం

## రైతుబంధు డబ్బులు రుణమాఫీకి మళ్లింపు

## లక్షలు రుణం తీసుకున్న వారికి మాఫీ కాలేదు

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బిఆర్ఎస్‌పార్టీ జగిత్యాల జిల్లా కార్యాలయం శనివారంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జడ్పి మాజీ చైర్‌పర్సన్ దావ వసంతసురేష్‌లు విలేకరుల సమావేశం నిర్వహించారు. కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కేసిఆర్ ఇచ్చిన అవకాశంతో 2020-23 వరకు తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో అప్పటి టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి సహకారంతో కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల, సిద్దిపేట, మంచిర్యాల, వేములవాడ, ఖానాపూర్ నియోజకవర్గాల పరిదిలో 94 దేవస్థానాలకు/ ఆలయాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, జగిత్యాల నియోజకవర్గంలో 9 ఆలయాలకు ఒక్కొక్కదానికి 10 లక్షలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ విషయంలో ప్రభుత్వ చేపట్టిన కమిటీ ఏమి చర్యలు తీసుకున్నారు. మా పార్టీ నాయకులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని 14 ఏళ్ల పాటు కేసిఆర్ పోరాడి తెలంగాణ సాధించారని యువతను ప్రోత్సాహంగా పార్టీని ముందుకు తీసుకొని వెళ్తామని చెప్పారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ అబద్దాలతో అధికారం దక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అవే అబద్దాలతో పాలన సాగిస్తోందన్నారు. లక్ష రుణమాఫీ చేశామని, చెబుతూనే రూ.2 లక్షలు మాఫీ చేస్తున్నట్లు పత్రిక ప్రకటనలు కోసం కోట్ల రూపాయల విలువ చేసే ప్రకటనలు రబీ, ఖరీఫ్‌లో చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టారు. రుణమాఫీలో కోతపెట్టి రైతులను మోసం చేశారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టారని అన్నారు. 2018లో అదే లక్ష లోపు రుణమాఫీకి రూ.19,198 కోట్లు అంచనా కాగా మొత్తం లబ్దిదారుల సంఖ్య సుమారు 37 లక్షలు యాసంగి రైతు బంధు లోనే 2 వేల కోట్లు ఎగ్గొట్టారు. వానాకాలం రైతు భరోసా ఊసే లేదు. కోటి 30 లక్షల ఎకరాలకు ఇస్తారనుకున్నా ఎకరాకు రూ.7500 చొప్పున రూ.10 వేల కోట్లు ఎగ్గొట్టారు. రుణమాఫీకి రేషన్ కార్డు నిబంధన పెడితే కుటుంబంలో రైతుకు మాత్రమే రుణమాఫీ వర్తింస్తుందని తద్వారా మరో 18 లక్షల మంది రైతులు తగ్గే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించేవారు ఎంపి ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలను మినహాయిస్తే మరో 2 లక్షల మంది తగ్గుతారు. వీరందరిని తొలగింపు ద్వారా 40 లక్షల మంది మేరకే రుణమాఫీ పథకం పరిదిలోకి వస్తారని అన్నారు. రైతుబంధు కింద జూన్‌లో ఇవ్వాల్సిన నిధుల నుంచే రూ.7000 కోట్లు రుణమాఫీకి దారిమళ్లించి రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్ అని అన్నారు. భట్టి విక్రమార్క రుణమాఫీకి 6 వేల కోట్లు విడుదల తుమ్మల నాగేశ్వరరావు రుణమాఫీకి 31 వేల కోట్లు విడుదల అంటున్నారని అన్నారు. దావ వసంతసురేష్ మాట్లాడతూ రైతులకు చేసేది రుణమాఫీ ప్రక్రియ కాదు ఎగనామా ప్రక్రియని అన్నారు. 6 గ్యారెంటీలు అమలు చేయాలని, కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలని 4 వేల పెన్షన్ అందించాలని టిటిడి నుంచి 90 లక్షల రూపాయలు జగిత్యాల నియోజకవర్గం ఆలయాలకు మంజూరు చేయించిన కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు వివిధ ఆలయ కమిటీల సభ్యులు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోకబాపు రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, మాజీ జెడ్పిటిసి కొల్ముల రమణ, మాజీ జెడ్పిటిసి జలేంధర్, ప్యాక్స్ చైర్మన్ గందె మాదవరావు కౌన్సిలర్లు ఆవారి శివాకేసరిబాబు, తురగ శ్రీధర్‌రెడ్డి, ఎలిగేటి అనిల్‌కుమార్, మహేష్‌గౌడ్, సత్యనారాయణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం ప్రవీణ్, నక్క గంగాధర్, చింతల గంగాధర్, ఎల్లందుల ఉదయశ్రీ, స్పందన, రత్నాకర్‌రావు, సాగి సత్యంరావు, వొల్లెం మల్లేశం, దయ్యాల మల్లారెడ్డి, పడిగేలా గంగారెడ్డి, నీలి ప్రతాప్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



# మంథని వార్త



## నేడు మహాలక్ష్మి అమ్మవారికి శాఖాంబరి ఉత్సవం

*మంథని - ప్రభాతవార్త*

మంథని పట్టణంలో ఎంతో ప్రసిద్ది గాంచిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారిని శాఖాంబరి అమ్మవారుగా అలంకరించనున్నారు. గురుపౌర్ణమి అషాడమాసాన్ని పురస్కరించుకుని భక్తులు ఆలయంలో శాఖాంబరి ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్బంగా అమ్మవారిని అన్ని రకాల కూరగాయలతో అందంగా అలంకరించనున్నారు. ఆలయంలో అమ్మవారికి తెల్లవారుజామున 4గంటలకు అభిషేకం, అర్చనలు అదేవిధంగా శ్రీచక్రానికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు సామూహిక శ్రీ లలిత సహాస్ర నామ పారాయణం చేయనున్నట్లు వారు తెలిపారు.



ఈ కార్యక్రమాన్ని భక్తులు విజయవంతం చేయాలని వారు కోరారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు

*పాలకుర్తి, ప్రభాత వార్త:*

పాలకుర్తి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శిల బదిలీలు జరిగాయి. కొత్తగా బదిలీపై వచ్చిన కొంత మంది పంచాయతీ కార్యదర్శులు శనివారం బాధ్యతలు చేపట్టగా మరి కొంత మంది ఇంకా బాధ్యతలను చేపట్టాల్సి ఉంది. బామ్లనాయక్ తండ కార్యదర్శిగా పల్లె అనిల్, బసంత్ నగర్ కార్యదర్శిగా కె. గంగా లక్ష్మి, ఎలుకలపల్లి కార్యదర్శిగా ముత్యాల రమ్య, ఈసాల తక్కలపల్లి కార్యదర్శి శ్రీరాముల నారాయణ, ఎలుకలపల్లి గేట్ కార్యదర్శిగా గాజుల శ్రావణ్, గుడిపల్లి కార్యదర్శిగా గొర్రె సంతోష్, గుంటూరుపల్లి కార్యదర్శిగా జి. మౌనిక, జయ్యారం కార్యదర్శిగా పెన్రు సాయి చరణ్, కన్నాల కార్యదర్శిగా శ్రీనివాస్, కొత్తపల్లి కార్యదర్శిగా మధుకర్, కుక్కల గూడూరు కార్యదర్శిగా దండుగుల అశోక్, పాలకుర్తి కార్యదర్శిగా యు. ప్రదీప్, పుట్నూరు కార్యదర్శిగా సుమలత, రామారావుపల్లి కార్యదర్శిగా రొంటాల వెంకట రమణా రెడ్డి, రానాపూర్ కార్యదర్శిగా భోగి వికాస్ కుమార్, ఉండేడ కార్యదర్శిగా అల్కా సంజు, వేమునూర్ కార్యదర్శిగా నూనె కావ్య, శ్రీ మారేడుపల్లి కార్యదర్శిగా శివపాలి సింగ్, ముంజంపల్లి కార్యదర్శిగా ఆర్. విజయ్ కుమార్ లు బదిలీ పై వచ్చారు.

## నాటిన చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిది

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఓదెల గ్రామ పంచాయతీ, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారిల ఆధ్వర్యంలో వైకుంతధామంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధులుగా సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, ఓదెల మండలం విద్యుత్ శాఖ ఇంజనీర్ మోహన్ నాయక్ లు పాల్గొని చెట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నివారణలో భాగంగా వైకుంత ధామంలో చెట్లు నాటడం వలన ప్రజలకు నీడను, పండ్లు, పూల చెట్ల వలన ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంటుందని వారన్నారు. నాటిన చెట్లను కాపాడే బాధ్యత గ్రామ పంచాయతీ, ప్రజలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఓదెల మేజర్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ భాస్కర్, ఈజీఎస్ అధికారి శ్వేత, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ లకు ప్రత్యేక ధన్యవాదాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం సతీష్, కోటి, క్యాతం మల్లేశం, మేర్గు సారంగం, డాక్టర్ వెంకటేశ్వర్లు, మేరుగు సత్యనారాయణ, క్యాతం వెంకటేశ్వర్లు, మేర్గు మల్లేశం, కోటగిరి స్వామి, నాగపురి రవి, ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు వాసు లు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో మూడో తరగతి వరకు సమంజసం కాదు

### ప్రాథమిక పాఠశాలల్లోనే పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించాలి

### సెమీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆహ్వానిస్తున్నాం : టిఎస్ యుటిఎఫ్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అంగన్వాడీలను ప్లే స్కూల్స్‌గా మార్చి మూడవ తరగతి వరకు నిర్వహించాలనే ప్రభుత్వ ప్రతిపాదన సరైంది కాదని విరమించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్‌సుందర్, అంబటి భూమేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా తల్లిదండ్రులు గుర్తించడం లేదని కనుక 1,2,3 తరగతులను అంగన్వాడీలకు అప్పగించడం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల మూసివేతకే దోహదపడుతుందని టిఎస్ యుటిఎఫ్ అభిప్రాయపడుతున్నారని అన్నారు. ప్రాథమిక ఉన్న పాఠశాలలను సెమీ రెసిడెన్షియల్‌గా మార్చాలనే ప్రతిపాదన ఆహ్వానించదగినదని ఎంపిక చేసిన పాఠశాలల్లో తరగతికొక టీచర్ సబ్జెక్టుకొక టీచర్ ప్రదానోపాధ్యాయులు, తగినంత బోధనేతర సిబ్బంది పాఠశాలలో ఉండేలా చూడాలని వారు సూచించారు

## చెరువు నాలా పరిసరాల్లో మురికి కాలువల ఆధునీకరణకు

### నిధులు మంజూరు చేయాలి

### మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డికి లేఖ రాసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు నాల పరిసరాల్లో మురికి కాలువ ఆధునీకరణ కోసం రూ.117.80 నిధుల మంజూరు చేయాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. చెరువు ఉప్పొంగి ప్రవహించే సందర్భంలో ప్రత్యేకించి వర్షాకాలంలో నాల పరిసరాలు ఉప్పొంగటంతో జనావాసాలు నీటిమయమవుతుండటం వల్ల ప్రత్యేకించి పరిసరాల నివాసితులు అందరు కూడా దళితులు, నివాసితులు అందరు కూడా దళితులు బలహీన వర్గాలు కావవడంతో తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నట్లు వెల్లడించారు. నాల కాలువ ఆధునీకరణ అంచనాలు రూపొందించగా రూ.117.80 లక్షలు కావాల్సిన అవసరం ఉందని మంజూరు చేయాలని ఎమ్మెల్సీ సిఎంకు లేఖ రాసారు.



## ఆరోగ్యం ముద్దు.... గంజాయి వద్దు....

### -- యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలో యువకులు, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే గంజాయికి దూరంగా ఉండాలని యుప్ టివి అధినేత పాడి ఉదయనందన్ రెడ్డి శనివారం తెలిపారు. గంజాయి తీసుకోవడం ద్వారా ప్రధానంగా నేరుగా మెదడు పైన, కేంద్ర నాడీ వ్యవస్థతో పాటు తదితర వ్యవస్థల పైన దారుణమైన దుష్ప్రభావాలు చూపుతాయన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువత, విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై వాళ్ళకి వాళ్ళే నేరాలకు పాల్పడతారని అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన వివరించారు.

# క్రీసెంట్ పాఠశాలలో ఘనంగా జరిగిన వన మహోత్సవ కార్యక్రమాలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండలంలోని ఇప్పలపల్లి గ్రామపరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో శనివారం కంప్యూటర్ ల్యాబ్,వన మహోత్సవ ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ఓంకార్‌యాదవ్,క్రిసెంట్ పాఠశాలల సీఈవో సయ్యద్ తహభిలాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. వనమహోత్సవంలో భాగంగా చెట్లను నాటారు. ఈ సందర్భంగా ఎస్సై ఓంకార్‌యాదవ్ మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదవాలని తల్లిదండ్రులు ఆకాంక్షలను నెరవేర్చాలని సమాజంలో క్రమశిక్షణతో జీవితాన్ని కొనసాగించాలని చరవాణినీ ఉపయోగించడం తగ్గించాలని మీకు ఎప్పుడైనా ఎక్కడైనా సమస్య ఎదురైతే పోలీస్ స్టేషన్ కి లేక 100కు సమాచారాన్ని అందిస్తే మేము వచ్చి చర్య తీసుకుంటామని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సీఈవో తహబిలాల్ మాట్లాడుతూ సయ్యద్ తహబిలాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కంప్యూటర్ ప్రాధాన్యతను వివరిస్తూ, ప్రతి ఒక్కరికి కంప్యూటర్ పరిజ్ఞానం ప్రాముఖ్యతను గుర్తించాలని నేటి సమాజంలో కంప్యూటర్ నైపుణ్యాలు అవసరమని చిన్ననాటి నుండి మా విద్యార్థులకు దీనిపట్ల అవగాహన కలిగించి నైపుణ్యం పెంచాలని ఉద్దేశంతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి స్వచ్ఛమైన చెట్ల గాలి ప్రధాన పాత్ర పోషిస్తుంది అని,కావున ప్రతిచోట చెట్లను పెంచి వాటిని సంరక్షించే బాధ్యత మన అందరిపైన ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ప్రిన్సిపాల్ సయ్యద్ నసీర్,ఎండి జాఫర్, ఉపాధ్యాయులు రాజవీర్,షరీఫ్ ఆలీ నాజీమ్ కృష్ణ ,పద్మజ,ఫర్జానా,తదితర ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.




## తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన ముదిరాజ్ కులస్థులు

**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం వెంకట్రావుపల్లె గ్రామంలో శనివారం రోజున చెరువు మత్తటిని గుర్తు తెలియని వ్యక్తులు కూల్చారని,గ్రామస్థులు జూలపల్లి



తహసీల్దార్ బషీరుద్దీన్‌కి వినతి పత్రాన్ని అందించారు. చెరువు మత్తడి వడ్కాపూర్ ముదిరాజ్ సంఘం రిజిస్ట్రేషన్ నెండర్‌కే 156 ఉండగా 200 మంది సభ్యులు సభ్యత్వం పొందియున్నారు. ఈ చెరువు పై జీవనం కొనసాగిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ఈ చెరువును ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోఆలని,5 లక్షల విలువ గల చేపలు జీవనోపాధిని కోల్పోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కనకట్ల స్వామి,ఉపాధ్యక్షులు జెట్టి సతీష్,తీగల రమేష్,వెంకటేశం,చిక్కుడు స్వామి,స్వామి,శ్రీనివాస్,రాజయ్య, కులసంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసీల్దార్ జే.స్వర్ణ**

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలిగేడు తహసీల్దార్ జే.స్వర్ణ అన్నారు. రైతులు వ్యవసాయ బావుల కులాల వద్దకు స్వర్ణ అన్నారు. రైతులు వ్యవసాయ బావుల వద్దకు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు కరెంటు వైర్లు చూసుకోని పోవాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పాత ఇల్లు గోడలు నాని కూలే ప్రమాదాలు ఉంటాయని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లిందని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న రెవెన్యూ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని కోరారు.



## అమ్మ మాట అంగన్వాడి బాట

**జూలిపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం కేంద్రంలో శనివారం రోజున అంగన్వాడీ సెంటెర్ 02 లో నిర్వహించిన సాముహిక అక్షరాభ్యాసము,అన్నప్రాసన కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొనారావుపేట బాలింత గృహ సందర్శన చేసి తల్లి,బిడ్డ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ,షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయించాలని ,తీసకోవాలని పౌష్టికాహారం, తీసు కోవాల్సిన ట్యాబ్లెట్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొనారావుపేట పంచాయతీ కార్యదర్శి సంతోష్,ఐపిడిఎస్ సూపర్వైజర్ తోట లక్ష్మి,అంగన్వాడీ టీచర్స్,ఆశా వర్కర్లు,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ తహసీల్దార్‌గా శంకర్

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ డిప్యూటీ తహసీల్దార్‌గా శంకర్ శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ది రాజ్ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో జిల్లా కలెక్టర్ డీఎస్ఓ ఆఫీసులో డిటిసిఎస్‌గా విధులు నిర్వహిస్తున్న శంకర్‌ను కాల్వశ్రీరాంపూర్ డిప్యూటీ తహసీల్దార్ గా బదిలీపై వచ్చారు.



## టైలరింగ్ పూర్తి చేసుకున్న మహిళలకు కత్తెర్ల పంపిణీ

**రామగిరి,ప్రభాతవార్త :**

మండలంలోని కల్వచర్ల గ్రామంలో రేండ్ల వెంకటయ్యస్మారకార్థం చేపట్టిన ఉచిత టైలరింగ్‌లో 90రోజుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న సుమారు 40మంది మహిళలకు సింగరేణి కార్మికుడు రెండ్ల కుమారస్వామి తన సొంత ఖర్చులు వెచ్చించి నాణ్యమైన కత్తెరలను పంపిణీ చేపట్టారు. శిక్షణ పూర్తి చేసుకోవడంతోనే ఆగిపోకుండా స్వయం సంవృద్ధి సాధించే దిశగా ఆలోచన చేయాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు కుమారస్వామిని శాలువాతో సత్కరించి తీపి పదార్థాన్ని అందజేశారు.



## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందిచాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందించాలని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం బిజేపి అధ్వర్యంలో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ కొసం ఉచిత విద్యుత్ అందించాలని దీక్ష చేశారు.దీక్షకు బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి



రెడ్డబోయిన గోపి సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్,కార్మికులకు ఇవ్వలసిన 10శాతం యారన్ సబ్సిడీ వెంటనే ఇవ్వాలని వర్కర్ టు ఓనర్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని అన్నారు.పాత పవర్‌లూం పరిశ్రమకు సంబందించిన బకాయిలను కట్టాలని ఇచ్చిన బిల్లులు వెంటనే మాఫీ చేయాలని అన్నారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉంది ఈ సంక్షోభానికి బతుకమ్మ చీరాల బకాయిలను ఇవ్వకపోవడం వస్త్ర పరిశ్రమ కార్మికులకు ఉపాధి లేక కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు.బిజేపి పట్టణ శాఖ అధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ వెంటనే అమలు చేయాలని అన్నారు. కార్మికులకు ఉపాధి కల్పించాలి అదేవిధంగా కార్మికులు ఆత్మహత్య చేసుకున్న వారికి ప్రభుత్వం వెంటనే తక్షణం పరిహారం చెల్లించాలని కోరారు. ఈ దీక్ష కార్యాక్రమంలో మున్సిపల్ మాజి చైర్మన్ , పార్లమెంట్ కన్వీనర్ ఆడెపు రవీందర్, కొండ నరేష్,గాజుల సదానందం, అనంద్‌బాబు, మోర రవి, శ్రీనివాస్,కోడం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లోకల్ యాప్ ఉద్యోగాల ప్రకటనల పేరుతో సైబర్ మోసాలకు పాల్పడ్డ అంతర్ రాష్ట్ర నిందుతులు అరెస్ట్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :**

లోకల్ యాప్ ఉద్యోగాల ప్రకటనల పేరుతో మోసాలకు పాల్పడుతన్న వ్యక్తులను అరెస్టు చేసినట్ల జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ శనివారం తెలిపారు.అంధ్రప్రదేశ్,తెలంగాణల రాష్ట్రాలలో ట్రాన్‌జ్ ఇండియా కార్పోరేషన్ నెట్‌వర్క్ కంపనిపై నందు 10 పిర్యాదులు అందనట్లు తెలిపారు.నిందుతులు ఎర్రబద్ది గోపి ,కురుబా అశోక్, మాదిగ బ్రహ్మేంద్ర ,మాదిగ స్వాతి, కురబ వరలక్ష్మి లను సిరిసిల్ల సైబర్ పోలీస్ అరెస్ట్ చేయడం జరగ[illegible]ని అన్నారు.అనంతపూర్ జిల్లాలో లోకల్ యాప్‌లో ఉత్పత్తి కంపెని నుండి కస్టమర్లుకు డైరెక్ట్ సెలింగ్ చేస్తామని యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటనలు చేయడంతో యువతను మోసం చేయడం జరుగుతుందని తెలిపారు.నిరుద్యోగులకు మల్టి కంపెని లెవల్ మార్కెటింగ్ విదానంలో కంపనిలో చేర్చుకుంటూ ఆఫీస్ యొక్క యజమాని గోపి కంపెని నుండి పెద్ద మొత్తంలో కమిషన్ పోందేవారు.సిరిసిల్ల పట్టణనికి దూస రమ్య జాబ్ ఇస్తామని నమ్మబలికి 400రుపాయలు అడుడగా పోన్ ఫే ద్వారా పంపాగా ఫోన్‌లలో మాట్లాడి జాబ్ వచ్చిందని నమ్మించి ఐడి క్రియేషన్ కొరకు 5000 రుపాయాల రమ్యని పంపిచాలని తెలిపారు. వారి చేతిలో మోసపోవడం జరిగిందని సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాగా కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు.వీరి నుండి ల్యాప్ టాప్ ,05 సెల్ ఫోన్‌లు స్వాదినం చేసుకోవడం జరిగిందని అన్నారు.ఎవరైన సైబర్ నేరాలకు గురైతే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పి తెలిపారు.



# కన్నాల రైతుల ఆశల్లో మట్టి పోసిన సింగరేణి





- 30 ఎకరాల్లో కొట్టుకొచ్చిన ఓబి మట్టి - మట్టికుప్పల్లో మునిగిపోయిన వరి నారు
- ఆందోళనలో రైతులు

**మంథని - ప్రభాతవార్త:** గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సింగరేణి ఓసిబి 2 మట్టికుప్పల నుండి మట్టి వరదలా పారి సమీపంలోని కన్నాల గ్రామ రైతులకు చెందిన 30 ఎకరాల్లో పేరుకపోవటంతో రైతులు వరినాట్లు పెట్టిన పంటపోలాలు పనికిరాకుండా పోయాయి. కన్నాల గ్రామానికి చెందిన గుడిసె గట్ట్టయ్య, గుడిసె రాజయ్య, రాజ్‌కుమార్, సంపత్, ఆశోక్, వీరయ్య, మల్లారెడ్డిలతో పాటు మరికొంత మంది రైతులకు చెందిన 30ఎకరాల సాగుభూమిలో రైతులు వరినాట్లు పెట్టుకుని దానిని సంరక్షించుకుంటున్న సమయంలో గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలతో కన్నాల గ్రామ సమీపంలోని ఓసిపి2 కు చెందిన మట్టికుప్పల నుండి భారీగా వరద వచ్చి పోలాల్లోకి చేరటంతో వరదనీటితో పాటు విపరీతంగా మట్టి కొట్టుక వచ్చి పోలాల్లో పేరుకపోయింది. దీనితో వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి వరినాట్లు పెడితే సింగరేణి ఓబి మట్టి కుప్పలతో తాము తీ వ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు. కన్నాల గ్రామ శివారులోని ఓపెన్‌కాస్టు బొగ్గు బావుల ద్వార వెలువడే మట్టితో నిత్యం పంటపోలాల్లో పేరుకపోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో వరదనీటితో పాటు మట్టికూడ పంటపోలాల్లోకి చేరటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. కన్నాల గ్రామంలోని రైతులు 30ఎకరాల్లో వేసిన వరినాట్లు పూర్తిగా సింగరేణి మట్టి పంటపోలాల్లో చేరటంతో వరినాట్లు మట్టిలో మునిగిపోయాయి. మరికొన్ని పంటపోలాల్లో సింగరేణి ఓబి మట్టి పేరుకపోవటంతో వరినాట్లు వేసే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా సింగరేణి అధికారులు కేవలం వారి ఆదాయం మార్గాలను మాత్రమే అభివృద్ధి పరుచుకుంటూ సమీపంలోని రైతులు వారి పంటపోలాలు మట్టి కుప్పల ద్వార దెబ్బతింటున్న పట్టించుకోవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి ఓపెన్‌కాస్టు మట్టికుప్పల చుట్టు వర్షపు నీరు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లకుండా కాలువద్వార సమీప వాగులోకి పంపించే ఏర్పాట్లు చేయటంలో సింగరేణి సంస్థ విఫలం కావటంతోనే ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం కన్నాల గ్రామంలోని 30 ఎకరాలకు చెందిన రైతులు ఒక్కొక్క ఎకరానికి వరినాట్లు పెట్టే సమయానికి దాదాపు రూ.40వేల వరకు ఖర్చుచేశారు. పంట చేతికి వస్తే ఆర్థికంగా అండగా ఉంటుందని భావిస్తున్న రైతులకు సింగరేణి ఓపెన్‌కాస్టు మట్టికుప్పలు రైతుల పాలిట ఆశనిపాతంలా ఏర్పడ్డాయి. తాము తీవ్రంగా నష్టపోయామని తమకు సింగరేణి సంస్థ పరిహారం చెల్లించాలని అదేవిధంగా ఓబి మట్టి కుప్పల నుండి వరదనీరు పంటపొలల్లోకి రాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

**- నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి**

**- రైతు గుడిసె గట్టయ్యయాదవ్**



సింగరేణి అదికారుల నిర్లక్ష్యంతో కన్నాల గ్రామానికి చెందిన 30ఎకరాలకు చెందిన రైతులు సింగరేణి ఓబి మట్టికుప్పల ద్వార తీవ్రంగా నష్టపోయారని నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.90వేలు నష్టపరిహారం చెల్లించాలని కన్నాల గ్రామానికి చెందిన రైతు గుడిసె గట్టయ్యయాదవ్ డిమాండ్ చేశారు. తాము దాదాపు రూ.40వేలు ఖర్చుచేసి భూమిని చదునుచేసుకుని వరినారు వేసి దానిని కాపాడి తీరా పంటభూమిలో వరినాట్లు వేసిన తరువాత ఓబి మట్ట్ కుప ్ల నుండి వరదనీటితో పాటు మట్టి కొట్టుక వచ్చి మా పోలాల్లో మట్టి పేరుకపోవటంతో పాటు వరినారు పూర్తిగా మట్టితో కురుకపోయిందని ఆయన అన్నారు. సింగరేణి నిర్లక్ష్యంతో తాము నష్టపోయామనని దీనికి వారే భాద్యత వహించాలని ఆయన అన్నారు సింగరేణ ఓబి మట్టికుప్పల మీదనుండి వరదనీరు పంటపోలాల్లో రాకుండా కాలువల ద్వార వాగులోకి మళ్లించే విధంగా సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలి



- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి,నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతనగర్ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనఖీ చేశారు.ఈ సందర్భంగా 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇంగ్లీష్ గణితం, బౌతిక శాస్త్రాలను బోధించారు.విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి వారిచ్చిన సమాధానల పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులకు గణితం ఆంగ్లం సబ్జెక్ట్‌లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ప్రధానోపాధ్యాయిరాలని ఆదేశించారు. ఇప్పటి నుండి 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు చేపట్టాలని 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఇప్పటినుండి పదవ తరగతి సిలబస్‌పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయిలను ఆదేశించారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తయారీ విధానమును స్టోర్ రూంలను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన బోజనం మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలోని బాలుర టాయిలెట్లను పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏవైన చిన్న చిన్న మరమ్మతులు ఉంటే వాటిని ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని తెలిపారు.పాఠశాలలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయిలు వివరాలు అడిగి తెలుసుకుని హాజరు పట్టిక మరియి సాధారణ సెలువు రిజిస్టర్‌లను పరిశీలిఒంచినారు,ముందస్తు సమాచారం లేకుండా సెలువు దరఖాస్తు ఇవ్వకుండా గైర్హాజరైన ఉపాద్యాయిలపై చర్యలకు డిఈవో అదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిరాలు శారద, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.



# ముత్తారం మండల కార్యదర్శులు వీరే...

- 14 గ్రామ పంచాయతీలకు 11 మంది కార్యదర్శుల నియామకం
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలో 14 గ్రామ పంచాయతీలకు గాను 11 మంది కార్యదర్శులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు ఖమ్మంపల్లి, అడవీ శ్రీరాంపూర్, ముత్తారం గ్రామ పంచాయతీలకు కార్యదర్శులను ఇంకా నియమించలేదు. ఇందులో దరియాపూర్ గుంటి సంధ్య, హరిపురం టి.నవ్య, ఇప్పల్లపల్లి మేరుగు అంజలి,కేశనపల్లి బూర్ల రాజేందర్, లక్కారం గర్రెపల్లి నరేష్, మచ్చుపేట ఎన్.సురేందర్, మైదంబండ భద్రు ఇస్లావత్, ఓడేడు ఇ.రవీందర్, పారుపల్లి ఎ.మల్లీశ్వరీ, పోతారం ఎస్.జయపాల్, సీతంపేట ఫయాజ్ మహ్మద్‌లను నియమించారు.

# చట్టాలపై అవగాహన అవసరం



- అడిషనల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన అవసరమని అడిషనల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ గోదావరిఖని ఆధ్వర్యంలో సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్ 3 హైస్కూల్‌లో విద్యార్థినీ, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం నిర్వహించారు. అడిషనల్ జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైబర్ క్రైమ్, వరకట్న నిషేధం, గంజాయి, ర్యాగింగ్, సెల్ ఫోన్ వినియోగం వల్ల అనర్థాలు వంటి చట్టాలపై పిల్లలకు అవగాహన కల్పించారు. గోదావరిఖని ఎసిపి మడత రమేష్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఏది మంచి, ఏది చెడు, మంచి స్పర్శ, చెడ్డ స్పర్శ అనే విషయాలను తెలుసుకొని ఏదైనా అభ్యంతకరం అనిపిస్తే తల్లిదండ్రులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫిషియేటింగ్ డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, జిడికె టూటౌన్ సిఐ ప్రసాద్ రావు, బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ టి.సతీష్, న్యాయవాదులు శైలజ, శ్రీనివాస్, జి.భూమయ్య, బి.అనురాధ, ఎన్.సురేష్, చరణ్ రెడ్డి, సామాజిక కార్యకర్త ఎం.శంకర్, ఎంఎల్ఎస్ఎ మెంబర్స్ సుజాత, తిరుపతమ్మ, పాఠశాల ప్రాధానోపాధ్యాయులు ఎన్.సుందర్ రావు తదితరులున్నారు.

# కొండగట్టులో జగిత్యాల అదనపు కలెక్టర్ పూజలు



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి సన్నిధిలో జగిత్యాల అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి శనివారం శ్రీ స్వామివారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజ లు జరిపి అనంతరం తీర్థ ప్రసాదాల ను అందిం చి సత్కరించారు.

